

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 5 | నవంబర్ | 2025 | పేజీలు : 20




# నేడు కార్తీక పౌర్ణమి



ఆలయాల్లో భక్తుల సందడి

ఉపవాస దీక్షలతో

పరమ శివునికి పూజలు,

నిత్యం దీపారాధన

పుణ్య స్నానాలకు గోదావరి

తీరానికి పయనం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 4, మేజర్ న్యూస్: శివకేశవులకు ప్రీతిపాత్రమైన రోజు . ఈ రోజు దీపం వెలిగిస్తే సర్వపాపాలు హరించడమే కాక అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మిక . ఈ మేరకు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు తెల్ల వారుజాము నుంచే భక్తులు చేరుకుని పూజలు చేసి దీపాలు వెలిగించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అంతేకాకుండా పలువురు నదీస్నానానికి ఏర్పాట్లు చేసుకున్నారు. కార్తీక పౌర్ణమి రోజున శివాలయాల్లో జ్వాలా తోరణం నిర్వహించడం అనవాయితీగా వస్తుందని భక్తులు పేర్కొంటున్నారు. కాగా పూలు , ఇతర పూజా సామాగ్రి మిగతా 2లో..



7 లో

## భక్తి వైభవంతో.. బుగులోని బ్రహ్మోత్సవాలు

అట్టహాసంగా సాగిన రథోత్సవం

ఆధ్యాత్మికోత్సాహం.. స్వామి వారి కళ్యాణం

తరలివచ్చిన భక్తజనులు.. ఉత్సాహభరితంగా మొదలైన జాతర

మార్మోగిన గోవిందా.. గోవిందా.. నామస్మరణలు

## నేడు మల్లంపల్లి కెనాల్ దగ్గర ఎన్‌హెచ్ (163)రహదారి మూసివేత

వాహనదారులు ఒకరోజు సహకరించాలి


ఎన్‌హెచ్ఏఈ చైతన్య

2 లో



## కోటగుళ్ళ లో ఫ్రాన్స్ దేశస్థుల సందడి

స్వామివారికి ప్రత్యేక పూజలు



2 లో

## నేడు పాలకుర్తిలో అఖండ జ్యోతి

శివ-కేశవులకు భేదం లేదని చాటిచెప్పే ఆలయం సోమేశ్వరాలయం


కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు





## కోటగుళ్ళ లో ఫ్రాన్స్ దేశస్థుల సందడి

### స్వామివారికి ప్రత్యేక పూజలు



గణపురం రూరల్ నవంబర్ 0 4 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం ఫ్రాన్స్ దేశస్థులు సందడి చేశారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎరిఫ్, ఎలిక్ లు ఆలయాన్ని సందర్శించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను ఫోటోలు వీడియోలు చిక్రికరించుకున్నారు కోటగుళ్ళ చరిత్రను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతమని కొనియాడారు.

## నేడు పాలకుర్తిలో ఆఖండ జ్యోతి

పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే, శివస్య హృదయం విష్ణువు- విష్ణుర్విష్ణోశ్చర హృదయం శివః'మహిమానిత్వమైన పాలకుర్తి సోమేశ్వరాలయంలో హరిహరులు స్వయంభూవులుగా కొలువైన క్షీరగిరి క్షేత్రంపై కార్తీక పౌర్ణమి రోజున జ్యోతిర్లింగంగా అఖండజ్యోతి దర్శనం కలదు.శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం.. శివుడు-సోమేశ్వరుడుగా, మహావిష్ణువు- లక్ష్మీనర సింహస్వామి సమేతంగా కొలువైన ఏకైక క్షేత్రం సోమేశ్వరాలయం, దక్షిణ భారతదేశంలో కేరళలోని శబరిమలై, తమిళనాడులోని అరుణాచలేశ్వరా లయం తర్వాత పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో వెలిగించే అఖండజ్యోతి మూడోవది కావడం విశేషం. గిరి ప్రదక్షణ, లక్ష దీపోత్సవం, అఖండజ్యోతికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నేడు మల్లంపల్లి కెనాల్ దగ్గర ఎన్‌హెచ్ (163)రహదారి మూసివేత



ములుగు క్రైమ్ నవంబర్ 04,( మేజర్ న్యూస్ సూర్య): మల్లంపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్) బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసి వేస్తున్నామని వాన దారులు సహకరించాలని నేషనల్ హైవే ఏఈ చైతన్య మంగళవారం తెలిపారు. కెనాల్ వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలతో ఇబ్బందులు జరుగుతున్నందున ఒక్కరోజు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ములుగు నుండి హనుమకొండ వెళ్లే వాహనాలు భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని, అదేవిధంగా హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు గూడెపాడ్ వయా పరకాల మీదుగా చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని ఆయన తెలిపారు. వాహనాలదారులు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు కార్తీక పౌర్ణమి

మొదటి పేజీ తరువాయి..

కొనుగోళ్ల తో ఉమ్మడి జిల్లా కేంద్రాలలో భక్తులతో రద్దీ నెలకొంది.

### కార్తీక పౌర్ణమి సందడి...

కార్తీక మాసం... శివ నామ స్మరణ మారుమోగుతోంది. శైవ క్షేత్రాలు దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. తీర్కొక్క పూజలతో భక్త జనులు పులకించిపోతున్నారు. ఉప వాస దీక్షలతో పరమ శివున్ని ఆరాధిస్తున్నారు. ఉదయం , సాయంత్రం దీపాలు వెలిగిస్తున్నారు. గోదావరి లో పుణ్య స్నానం అచరించడానికి అసక్తి చూపుతూ తీరానికి పయనమవుతున్నారు. గంగమ్మ కు పూజలు చేస్తూ హారతులిస్తున్నారు. కార్తీక మాసంలో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో మహా విష్ణువు ను తులసీ దశాలు, కమలాలతో పూజిస్తే సమస్త సౌఖ్యాలు సిద్దిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. బిల్ల దశాలతో, రుద్రాక్షలతో పూచించిన వారు అనంద సౌఖ్యాలతో పాటు శివసాయుజ్యం పొందుతారని పురోహితులు తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు అయ్యప్ప భక్తులు మాలధారణ చేస్తారు. చాలా మంది తమ ఇళ్ల లో తులసి కళ్యాణం జరిపిస్తారు.

### మట్టి ప్రమిదల్లో దీపాలు...

కార్తీక పౌర్ణమి రోజు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి శివాలయాల్లో



రుద్రాభిషేకం నిర్వహిస్తారు. మట్టి ప్రమిదల్లో 365 వత్తులతో దీపాలను ఆవు నెయ్యితో వెలిగిస్తే సమస్త పాపాలు తొలిగి పోతాయని కార్తీక పురాణంలోని గాథలు, ఇతివృత్తాలు, ఉప కథలు చెబుతున్నాయి. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కృత్తిక నక్షత్రం పౌర్ణమి రోజు ఉండే దాన్ని కార్తీక మాసంగా పిలుస్తారు. ఈ సమయంలో నీరు మానవుల మనస్సు మీద చంద్రుని ప్రభావం అధికంగా ఉంటుందని చెబుతున్నారరు. చంద్రుడు చాలా శక్తివంతంగా ఉండటంతో దీనికి కౌముది మాసమని పేర్లు అని పేర్కొంటున్నారు.

# గ్రేటర్ వరంగల్ ను వరద ముప్పు నుండి శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

**డ్రైన్ డక్ట్ లు, రీటైనింగ్ వాల్స్ నిర్మాణం, నాలాలు,డ్రైన్స్ విస్తరించాలి**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద వివిధ శాఖల అధికారులతో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సమీక్ష**

హనుమకొండ , నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ నగరానికి వరద ముంపు ముప్పు నుండి తప్పించేందుకు శాశ్వతమైన పరిష్కా రానికి సమగ్ర ప్రణాళికలను అధికారులు సమన్వయంతో రూపొందించాలని హనుమకొండ, వరంగల్, జిల్లాల కలెక్టర్లు స్నేహశబరీష్,డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు.మంగళవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో వరద ముంపు బారీ నుండి నగరాన్ని రక్షించేందుకు మున్సిపల్, రెవెన్యూ, సాగునీటిపారుదల, రెవెన్యూ, కుడా ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు, గ్రేటర్ కమిషనర్ లు రూపొందించాల్సిన సమగ్ర ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. నగరంలోనికి ప్రధానంగా వరద నీరు ఏయే ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది, ఉన్న నాలాలు, వాటి సామర్థ్యం, కచ్చా నాలాలు,గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఉన్న చెరువులు, ముంపు కాలనీలు, డ్రైన్ డక్టులు, ప్రస్తుతం చెరువుల పరిస్థితి, ఆక్రమణలు,



నగరం నుండి వరద నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు ఉన్న మార్గాలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, డ్రైన్ డక్టుల నిర్మాణం, నాలాలు, డ్రైనేజీల విస్తరణ, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగరంలో భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా వరద ముంపు నుండి తప్పించేందుకు శాశ్వత సమగ్ర ప్రణాళిక ను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు నిపుణుల సలహాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ వరద ముంపు శాశ్వత నివారణకు పటిష్టమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు. వరద నీరు కాలనీల నుండి నేరుగా నగరం నుండి బయటికి వెళ్లే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలో అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, మున్సిపల్, ఇరిగేషన్ ఎస్ఈ లు సత్యనారాయణ, రాంప్రసాద్, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ, వరంగల్ ఆర్డీవో లు రాథోడ్ రమేష్, సుమ, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి




### ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్




తొర్రూరు నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు.తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, సుజాత లతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు.యువత సేవాగుణంతోపాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నేటి యువతే దేశ భవిష్యత్తు అన్నారు. శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు.ప్రిన్సిపాల్ బి. రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారతారని తెలిపారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని ,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఒక మార్పుకు దారి చూపే దీపం కావాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం అలవడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జి. మోహన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నర్సంపేట ఎమ్మెల్యే నల్లబెల్లిలో పర్యటించాలి

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి

నల్లబెల్లి, నవంబర్ 4 మేజర్ న్యూస్ , సూర్య: మండల కేంద్రమైన నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిశీలించడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణమే పర్యటించాలని చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, బీసీ నాయకులు మామిండ్ల అయిలయ్య, ఎండీ నన్నేసాహేబ్ కోల లింగయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లి మెయిన్ రోడ్డు పొడవునా డ్రైనేజీ సిస్టం మొత్తం దెబ్బతిన్నదని గతంలో కట్టిన సైడ్ కాలువలు పూర్తిగా కూలిపోయి మట్టితో నిండిపోయి రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలతో నిండి పోయిందన్నారు. డివైడర్ సిస్టంతో వేసిన సిసి రోడ్డుకు బయట ఉండవలసిన విద్యుత్ స్తంభాలు కొలతల ప్రకారం రోడ్డుకు అవతల ఉండే విధంగా చర్యలు చేపట్టకుండానే యధావిధిగా స్తంభాలను అలాగే ఉంచి సీసీ రోడ్డు వేయడం వలన విద్యుత్ స్తంభాలు రోడ్డులో అస్తవ్యస్తంగా ఉండడం వలన వాహనదారులకు ఉండవలసిన రోడ్డు వెడల్పు వినియోగంలోకి రాక వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం తగినంత వెడల్పుగా లేకపోవడం వలన ఒక వాహనం ఎదురైతే మరో వాహనం వెళ్లకుండా వెనక్కి రావలసిన పరిస్థితి ఉందన్నారు అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం వలన వర్షపు నీరు ఇండ్లలో వాడిన డ్రైనేజీ నీటితో దుర్గంగా మారిందన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో నాటిన చెట్ల మొక్కలు సంరక్షణ లేక ఎండిపోవడమే కాకుండా గ్రీనరీ స్థానంలో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది అన్నారు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ 31 గ్రామపంచాయతీలు



ఇతర మండలాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ప్రతిరోజు వ్యాపార వాణిజ్య అవసరాల కోసం మండల కేంద్రానికి రావడం వలన ప్రజలకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికీ అసౌకర్యంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి సోమవారం మండల కేంద్రంలో సంత ఉండటం మూలంగా సంతకు ప్రత్యేకంగా స్థలం లేకపోవడం వలన రోడ్డు మీదనే చిరు వ్యాపారులు సంతగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నడుపుకోవడం వలన సంతకు వచ్చే ప్రజల రద్దీతో రోడ్డు నడవడానికి ద్విచక్ర వాహనాలు కూడా పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలకు సోమవారం వచ్చిందంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.తహిసిల్దార్,ఎంపిడివో, గ్రామ పంచాయతీ, పాఠశాలల ఆవరణలో సిసి లేకపోవడం వలన నీళ్లు నిలిచి అధికారులకు విద్యార్థులకు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు ఈ కార్యాలయాలలో వెంటనే సిసి వేయాలన్నారు.సంతను రోడ్డు మీద కాకుండా బయట ఏర్పాటు చేయడానికి కావలసిన స్థల సేకరణతో పాటు మంచినీరు మరుగుదొడ్ల వసతులను కల్పించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తుదారులకు ప్రతి మండల కేంద్రంలో 50 వ్యాపార కేంద్రాలను నిర్మించి వృత్తిదారుల సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పండ్లు కూరగాయలు చికెన్ , చేపలు, సెలూన్ షాపులు, బంగారు వెండి నగలు, వడ్రంగి, కమ్మరి కుమ్మరి రజక చేతివృత్తులకు సంబంధించిన మడిగలను నిర్మించుటకు స్థలన సేకరణ చేయుటకు గాను దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే గారు నల్లబెల్లిని సందర్శించాలని ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు





## పోచారంలో పిడుగు పడి రైతు, ఎద్దు మృతి



పరకాల, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతుతో పాటు ఎద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మహిపాల్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు రైతు మృతి చెందారు. దీంతో పోచారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుకుంది. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు .

## ఎలక్షన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### పాలకుర్తి నియోజకవర్గ ఎలక్షన్ డిటి దేవ



తొర్రూర్ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) ఎలక్షన్ల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ ఎలక్షన్ డీటీ దేవా అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం స్థానిక కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నరసయ్య అధ్యక్షతన బిఎల్వోలు జిపిఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆన్లైన్ ఓటర్లలో దార్ల మ్యాపింగ్ చేయుట గురించిఅవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నజీముద్దీన్ ,బి ఎల్ ఓ లు జి పి ఓ లు ఎలక్షన్ ఆపరేటర్లు వీఆర్ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: పత్తి విక్రయించడానికి వచ్చే రైతు లను జీన్నింగ్ మిల్లు ల యాజమా న్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బం దులకు గురి చేయొద్దని ౽జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పత్తి కొనుగోలు పైన వ్యవసాయ, మార్కెటింగ్, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం తో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రా లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేయకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు సూచించారు. వ్యవసా య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశం లో అదనపు కలెక్టర్ బె న్ష లోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, సి సి ఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ లో హద్దు రాళ్లు ధ్వంసం

### అధికారం అండతోనే వెంచర్ పై కుట్ర

### మాజీ జడ్పీటీసీ - పోలీస్ ధర్మారావు

### ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

గీసుగొండ నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొనయమాకుల గ్రామ శివారులోని దివిజ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (సర్వే నెంబర్ 783,784లోని)12 ఎకరాల లేఔట్ ప్లాట్ లో గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ డోజర్ తో హద్దు రాళ్ల ధ్వంసం చేశారని మాజీ జెడ్పిటిసి,బిఆర్ఎస్ నాయకులు పోలీస్ ధర్మారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హద్దు రాళ్లు ధ్వంసం చేసినవారిలో కాంగ్రెస్ నాయకులు రాజు,తిరుపతి,రాజేశ్వరరావు,సంతోష్,రహీం,సుకుర్,చందర్ రావు మరికొంతమంది వ్యక్తులు కలిసి అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్న తన కుడా లే అవుట్ ప్లాట్ లో ట్రాక్టర్ డోజర్ తో హద్దు రాళ్ళు ధ్వంసం చేశారని ఆరోపించారు.అధికారం ఉందన్న అండతో కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించారు.ధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ధర్మారావ్ పేర్కొన్నారు.ఇదే విషయమై సీఐ ని వివరణ కోరగా వెంచర్ యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కళా నైపుణ్యాల ప్రదర్శనకు చక్కటి వేదిక

### ఘనంగా యువజనోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: కళా నైపుణ్యాల ప్రదర్శనకు చక్కటి వేదిక అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా యువజన ఉత్సవాలను స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారుఈ సందర్భంగా





కలెక్టర్ మాట్లాడుతూ యువత సాంస్కృతిక కళా రంగాలలోని అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. దీనివలన భవిష్యత్తులో ప్రతి చోట ఉద్యోగ అవకాశాలలోనూ సాఫ్ట్వేర్ రంగంలోనూ వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రత్యేక అంశంగా వీటిని తీసుకుంటారని విద్యార్థులు యువత గమనించాలని తెలిపారు. ప్రతి అంశంలోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.యువత అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయి లోనూ జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనపరిచాలని పేర్కొన్నారు. ఇటువంటి పోటీలను యువత ఉపయోగించుకొని జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. యువజన ఉత్సవాలలో ప్రతిభ నైపుణ్యము కనబరిచి ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. పోటీలలో జానపద గేయాలు జానపద నృత్యాలు , కథారచన ఉపన్యాసం, కవిత్వము, సైన్స్ మేళ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు, జిల్లా సైన్స్ అధికారి సిహెచ్ ఉపేందర్, యువత పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలు బూతు లెవెల్ ఏజెంట్లను నియమించు కోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### పార్టీ నాయకుల తో

### బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):అన్ని రాజకీయ పార్టీల బూతు లెవెల్ ఏజెంట్లను నియమించు కోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు జిల్లాలోని డోర్నకల్ పరిధిలో 267, మహబూబాబాద్ పరిధిలో ఉన్న 288, పోలింగ్ కేంద్రాలలో కేంద్రానికి ఇద్దరు చొప్పున అన్ని రాజకీయ పార్టీల బూతు లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. అందుకు అనుగుణంగా తమ ప్రతిపాదిత ఏజెంట్ల వివరాలు ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పూర్తి వివరాలు ఇవ్వాలని, సమావేశానికి హాజరైన రాజకీయ



పార్టీల ప్రతినిధులకు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి, శ్యాంసుందర్, భారతీయ రాష్ట్ర సమితి ప్రతినిధి మార్నేని కిరణ్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి రామారావు, సిపిఐ పార్టీ ప్రతినిధి అజయ్ సారథి, సిపిఎం పార్టీ ప్రతినిధి రాజమౌళి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏవో పవన్ కుమార్, పాల్గొన్నారు.





## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు

# సర్వేను త్వరగా పూర్తి చేయాలి

### వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి

### ఇండ్లు దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కలిగిన పంటలు రోడ్ల నష్టం పై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద , రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలిపారు. సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మ సాగర్ రిజర్వాయర్ గేట్స్ ఎత్తాలాన్నారు. భారీ వర్షాలు రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం



వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలని తెలిపారు. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యము ను బాయిల్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవో మేన శ్రీను ను ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన వారిని వెంటనే ఆదుకునేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. రెండు మండలాల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అర్హతల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు అందించాలని అధికారులకు సూచించారు. పంట నష్టం సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలని,ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారం అందించేందుకు వారి వివరాలను నమోదు చేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేవిధంగా వ్యవసాయ అధికారులు సర్వే చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చర్యలలో భాగంగా మరమ్మతులు చెప్పటాలన్నారు. రోడ్ల పై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను బుధవారం నుండి ప్రారంభించి వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు –కొత్తకొండ ల ఉన్న రోడ్డు స్ట్రెంతేనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు ప్రతిపాదనలు అధికారులు అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మ సాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, సాగు నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి అందజేయాలి

### తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనుల వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి

### భవిష్యత్తు లో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్





కాన్ఫరెన్స్ హాల్లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్దరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు. పునరుద్దరణకు తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేషన పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్వో విజయ లక్ష్మి , ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి నేషనల్ హైవే బ్రిడ్జ్ మేనేజర్ తదితరుల తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే 163జీ మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాల ను కలుపుతూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 176.52 హెక్టార్ల ల్యాండ్ అక్విజేషన్ కు గాను ఇప్పటివరకు 171.34 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిందని తెలిపారు. పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవోలను అధికారులను ఆదేశించారు. 22.02 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసుల తో పెండింగ్ లో ఇప్పటివరకు పేమెంట్ అయి అవార్డ్ పాస్ అయిన కేసులలో మ్యుటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న చెల్లింపులను త్వరగా చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరిత గతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ,వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమా, ఉమారాణిలు, వరంగల్ తో తాసిల్దార్ శ్రీకాంత్, ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు కట్టను పరిశీలించిన మేయర్, కమిషనర్

వరంగల్ టౌన్, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: నగర మేయర్ గుండు సుధారాణి , నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ గారితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి, స్థానికంగా ఉన్న నాలా స్థితిగతులు, భద్రకాళి చెరువు కట్ట పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.గతంలో చెరువు కట్ట తెగిన దృష్ట్యా, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు పటిష్ట చర్యలు తీసుకోవాలని మేయర్ ఇంజినీరింగ్ శాఖ బల్దియా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ స్థానికం గా ఉన్న లోతట్టు ప్రాంతాలను నేరుగా పరిశీలించి బాధితులతో మాట్లాడి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిం





చేలా భరోసా కల్పిస్తూ వరద రాకుండా చర్య లు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులతో మాట్లాడి వరద ముంపు కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మేయర్ పేర్కొన్నారు అనంతరం పోతన నగర్ నుండి ప్రవ హించే నాలా స్థితి గతులను భౌతికం గా మేయర్ కమిషనర్ లు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్, రాడేకర్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవికుమార్, ఇరిగేషన్ అధికారులు, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి,రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్

తాడ్వాయి నవంబర్ 4మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 21, 22 తేదీలలో మేడారం జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సర్వే నిర్వహించారు.ఈసర్వేలో భాగంగా అనేక సమస్యలు మా సంఘం వెలుగులోకి వచ్చాయి. ఈ సమస్యలు పరిష్కరించాలని మేడారంలో కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట వేసుకోవద్దని అధికారులు ప్రభుత్వం రైతులకు చెబుతున్నారు. నష్టపరిహారం మాత్రం ఇవ్వడం లేదు, పంట నష్టపోయే ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నిర్దిష్టంగా శాశ్వత తరహాలో నష్టపరిహారం ఇవ్వాలని మేడారం జాతరలో శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని, మేడారంలో 24 గంటల వైద్య సదుపాయం జాతర తర్వాత కూడా రద్దీగా ఉండే ప్రాంతాలలో శాశ్వతమైన టాయిలెట్స్ నిర్మించాలని చుట్టుపక్కన ఉన్న గ్రామాలలో కూడా అభివృద్ధి చేయాలని,తాత్కాలికమైన నాసిరకమైన పనులు కాకుండా శాశ్వతమైన నాణ్యమైన పనులు చేయాలని మేడారం జాతరకు 300 కోట్లు కేటాయించాలని, జాతర తర్వాత పారిశుద్ధ్య పనులు సత్వరతగా చేయాలని అని అన్నారు. ప్రతి సంవత్సరం జాతరకు



వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ శాశ్వతమైన పనులు మాత్రం చేయకుండా నాసిరకమైన పనులు చేసి కాంట్రాక్టర్లు డబ్బులు సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారు. అని మండిపడ్డారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మేడారంలో నవంబర్ 6న జరుగు ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తోలం కృష్ణయ్య,ఆలము అర్జున్, మాజీ సర్పంచ్ సీడం బాబురావు, పీరీల వెంకన్న,సిద్ధ బోయిన స్వామి పూజారి, కురుసం రవి,ఆలం సుధీర్, సిద్ధబోయిన నర్సింగరావు, సిద్ధ బోయిన రవి, వట్టం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

## జిల్లా ఉపాధి అధికారి టి.రజిత



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్4, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా ఉపాధి కార్యాల యం లో ఈ నెల 6న జాబ్ మేళ నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత మం గళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహబూ బాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యం లోఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మహబూబాబాద్ లో ఖాళీగా ఉన్న డెవలప్మెంట్ మేనేజర్, టీం లీడర్, లైఫ్ మిత్ర పోస్టుల భర్తీకి అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్దులకు ఉద్యోగవ కాశాలను కల్పించనున్నట్లు తెలిపారు.ఈ నియామకాలు పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ విధానంలో ఉండునని, హౌస్ వైఫ్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్, నిరుద్యోగులు మరియు ఫ్రెషర్స్ ఎవరైనా ఈ జాబ్ మేళా కు హాజర వవచ్చునని, అభ్యర్థులు 25 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి ఎస్.ఎస్.సి ఇంటర్ ఆ పైన చదువులు కలిగిన వారు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పించబ డునని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరా లకు మదార్ ఫోన్ నెం. 9866575716 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. మంగళవారం కేంద్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ 'సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్' ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీరాం నగర్ బిసి కాలనిలో ప్రారబించిన ఈకార్యక్రమానికి దైవకృప వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు భానోత్ లోకేష్ అధ్యక్షత వహించగా రామరాజు మేనక ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న శంతన్ రామరాజు మాట్లాడుతూ రోజురోజుకూ సమాజంలో ఉత్పన్న మవుతున్న ఆర్థిక అసమానతలు నిరుపేద మహిళల జీవితాలను ఛిద్రంచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి చిన్న విషయానికి కుటుంబంపై ఆధార పడకుండా తనకాళ్ళమీద తను నిలబడేలా కుట్టుమిషన్ ఉచిత శిక్షణ ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ తో పాటు పెయింట్, జూట్ బ్యాగుల తయారీలో పూర్తిస్థాయి శిక్షణ ఇస్తామని అన్నాడు. ఆసక్తి ఉన్న మహిళలు శిక్షణ తీసుకొని గౌరవంతో జీవనం కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నవిత, కృష్ణవేణి, భారతమ్మ, గౌతమి, స్వప్న, మల్లమ్మ, స్పందన, జ్యోతి, అనిత, విజయ, సుమలత, ఉమ, నీలమ్మ, శ్రావణి, శోభారాణి, అనూష, శైలజ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు



జఫర్ గడ్, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: శివ-కేశవులకు ప్రీతికరంగా భావించే కార్తీకమాసంలో ఆర్యవైశ్య మహిళలు మంగళవారం వన భోజన కార్యక్రమాలను నిర్వహించారు.కార్తీకమాసం ముందు రోజు మహిళలు మంగళహారతులతో రామాలయం వద్ద గల ఉసిరిచెట్టు వద్ద దీపారాధన చేసి పూజలు జరిపారు. ఉసిరి చెట్టును ఈ మాసంలో పూజించడం, అదేవిధంగా దీపదానం చేయడం వలన మహా పుణ్యఫలితాలు వస్తాయని మహిళలు పేర్కొన్నారు. అనంతరం ఉసిరి చెట్టు కింద సహఫంక్తి భోజనాలు చేసారు.ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, దొడ్డ ఉమ,. రేవతి. సమత సుమ .ధనలక్ష్మి స్వాతి ఉమా. ప్రావిణ్య. మాధవి. శిరీష. వైశాలి. విజయలక్ష్మి మాధురి. పాల్గొన్నారు

# భక్తి వైభవంతో.. బుగులోని బ్రహ్మోత్సవాలు

**అట్టహాసంగా సాగిన రథోత్సవం**

**ఆధ్యాత్మికోత్సాహం.. స్వామి వారి కళ్యాణం**

**తరలివచ్చిన భక్తజనులు.. ఉత్సాహభరితంగా మొదలైన జాతర**

**మార్మోగిన గోవిందా.. గోవిందా.. నామస్మరణలు**



రేగొండ, నవంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు (జాతర) మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా జాతర నిర్వహిస్తుండగా తెల్లవారుజాము నుంచే స్వామివారి గుట్ట వద్ద భక్తుల సందడితో పవిత్ర వాతావరణం నెలకొంది.

## అట్టహాసంగా సాగిన రథోత్సవం

మంగళవారం ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులను జాతర వంశీయ అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు గృహం నుంచి డప్పు చప్పుల నడుమ, వాయిద్య ఘోషల మధ్య గుట్టకు రథంపై తరలించారు. పుష్పాల హారాలతో అలంకరించిన రథంలో స్వామివారు గ్రామ వీధుల్లో విహరించగా, భక్తులు తాడులు పట్టి గోవిందా... గోవిందా... అంటూ నినాదాలు చేస్తూ సాయంత్రానికి గుట్టకు చేరారు. దీంతో బ్రహ్మోత్సవాలలో భాగంగా జాతర తొలిరోజు ఉత్సాహభరితంగా ప్రారంభమైంది.

## ఆధ్యాత్మికోత్సాహం.. స్వామి వారి కళ్యాణం

జాతర ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డులో సాయంత్రం స్వామి, అమ్మ వార్ల కళ్యాణం ఆధ్యాత్మికోత్సాహంతో జరిగింది. వేదపారాయణాల నడుమ, హారతుల మధ్య కళ్యాణ మహోత్సవం భక్తి రసంతో నిండిపోయింది. భక్తులు పూలు, కొబ్బరికాయలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించారు. భక్తిశ్రద్ధల ప్రతీకగా ముడుతనపెల్లి చేరాలు స్వామివారికి రాతి పాదాలు సమర్పించడం విశేషం. కళ్యాణానంతరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. పరకాల, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి తో పాటు సమీప ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్, భద్రతా, వైద్య సదుపాయాలు, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు జాతర చైర్మన్ గంగుల రమణా రెడ్డి, ఈవో బిళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో సక్రమంగా జరిగాయి.

## నేడు జరగనున్న కార్యక్రమాలు :

నేడు(బుధవారం) స్వామి వారి దర్శనములు, ఏనుగు గుర్రం వాహనముల ఊరేగింపు కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి. ప్రకృతి అందాల నడుమ భక్తి, ఉత్సాహం, ఆనందం కలగలిసి బుగులోని ప్రాంతం భక్తి వైభవ పర్వంగా మారిపోనుంది.





# సోషల్ మీడియా పోస్టులపై నిఘా

**గ్రూప్ అడ్మిన్ దే బాధ్యత**

**గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్**



గీసుగొండ నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)సోషల్ మీడియాలో అసభ్యకర, అనైతిక,విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. సోషల్ మీడియా పోస్టులపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. యువత సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సాప్ ,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ తదితర సామజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచేలా, రెచ్చగొట్టేలా,అవమానకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేలా ప్రోత్సహించడం, సహకరించడం,కుట్ర చేయడం వంటివి కూడా చట్టరీత్యా నేరమని,గ్రూప్ అడ్మిన్ దే బాధ్యత అని,అడ్మిన్లు కూడా జాగ్రత్త వహించాలని సూచించారు.యువత అనవరమైన చిక్కుల్లో పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు.

## నాగరాజుపల్లి గ్రామంలో అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య



నల్లబెల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు పిండి కొమురయ్య 56 సంవత్సరాలు అప్పుల బాధను భరించలేక సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే, నిన్న మధ్యాహ్నం సుమారు 1 గంట ప్రాంతంలో కొమురయ్య తన పొలంలో గడ్డి మందు ప్యారాక్వాట్ తాగి పడిపోయారు. సాయంత్రం 4 గంటల సమయంలో పొలం పక్కగా వెళ్తున్న గ్రామస్తులు గమనించి, వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తక్షణమే ఆయనను ఆటోలో నర్సంపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా వైద్యులు ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ కు రిఫర్ చేశారు. ఎంజీఎం లో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున సుమారు 1 గంట ప్రాంతంలో కొరయ్య మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఒక్క కొడుకు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. రైతు కుటుంబానికి ప్రభుత్వం తగిన సాయం అందించాలంటూ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోటగుళ్ల దీపోత్సవానికి అంకురార్పణ

**ఆలయంలో ప్రత్యేక పూజలు పంచ జ్యోతి ప్రజ్వలన**

**కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ల పరిరక్షణ**

**కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**



గణపురం రూరల్ నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం నిర్వహించే దీపోత్సవ కార్యక్రమానికి మంగళవారం అంకురార్పణ జరిగింది. కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం 21 వేల మట్టి ప్రమిదలతో నిర్వహించే దీపోత్సవం సందర్భంగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# నష్టపరిహారం చెల్లించాలి

**తుడుందెబ్బ మేడారం గ్రామ కమిటీ నూతన అధ్యక్షులు సునీల్ ఎన్నిక**



తాడ్వాయి నవంబర్ 04మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు సునీల్ అన్నారు. మంగళవారం మాజీ సర్పంచ్ చీడం బాబురావు, సిద్దబోయినా స్వామి పూజారి, పీరీల వెంకన్న ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా గడిగ సునీల్,వట్టం సురేష్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పీరీల వినోద్,సహాయ కార్యదర్శిగా వట్టం నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆలం శంకర్, అధికార ప్రతినిధిగా సిద్ధబోయిన రవి, స్పోర్ట్స్ ఫోక్ పర్సన్ కోట ప్రసాద్, కోశాధికారి ఆలం సమ్మారావు,ప్రచార కార్యదర్శి ఆలం సుధీర్ ఎన్నుకోనున్నారు.ఆదివాసీల పైన జరుగుతున్న సమస్యల పైన మేడారంలో రెండో పంట నష్టపోతున్న రైతులకు నష్టపరి హారం చెల్లించాలి. రోడ్లు వెడల్పు చేస్తున్న క్రమంలో భూములు కోల్పోతున్న ప్రజలకు నష్టపరి హారం గత20 సంవత్సరాల నుండి ఆదివాసీ ప్రజలు పోడు సాగు చేసుకుంటున్న పట్టాలు రాలేదు ఈ ప్రభుత్వం అయినా ఆదివాసీ లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి



కాటారం, నవంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి పాడి రైతులకు సూచించారు. కాటారం మండలం దేవరాంపల్లి, రేగుల గూడెం గ్రామాలలో పశు వైద్యాధికారులు డాక్టర్ ధీరజ్, రమేష్ తో కలిసి సుమారు 125 గేదెలకు, 74గోజాతి పశువులకు టీకాలు వేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాడి రైతులు తప్పనిసరిగా తమ పాడి పశువులకు ప్రభుత్వం ద్వార ఉచితంగా అందించే గాలికుంట టీకాలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి

## దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ధర్మసాగర్ రూరల్, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు.



వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న



పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలిపారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలిపారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### వర్చువల్ గా నిర్వహించిన సమావేశం పాల్గొన్న కమిషనర్



వరంగల్ టౌన్, నవంబర్ 4 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్ ఐ యు ఏ ప్రతినిధులకు సూచించారు. మంగళ వారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ) వారు నిర్వహించిన వర్చువల్ సమావేశం లో కమిషనర్ ప్రధాన కార్యాలయం నుండి పాల్గొని ప్లాంట్ ఏర్పాటు కు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరం లో 100 టి పి డి సామర్ధ్యం తో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి గతం లో నగరం లో చెత్త సేకరణకు చెందిన సమాచారం అందజేశామని, ఎన్ ఐ యు ఏ వారు నగరం లో క్షేత్ర స్థాయి లో వాస్తవ శానిటేషన్ స్థితి గతులను కూడా అధ్యయనం చేశారని తెలిపారు. ఇందుకు సంబంధించి చెత్త సేకరణ విధానాలు, చెత్త తరలింపు పద్ధతులను సమగ్రం గా అధ్యయనం చేసిన నేపధ్యం లో ప్లాంట్ ఏర్పాటు అవసరమైన సామాగ్రి సమకూర్చుకొని ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ వారికి సూచించారు. కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ , ఎన్ ఐ యు ఏ సభ్యులు అనురీత, దీప్తి, ప్రతి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## యువతికి బ్లాక్ మెయిల్ ఫోన్లు

### అరెస్టు చేసిన ఎస్ఐ అశోక్




దామెర:సూర్య(మేజర్ న్యూస్) దామెర పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు ఈ క్రింది వివరాలు వెల్లడించారు.ఈ వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన కక్కెర్ల అనిల్ కుమార్ దామెర మండల కేంద్రానికి చెందిన ఓ యువతిని ఆన్లైన్లో పరిచయం చేసుకుని అనంతరం మెసేజెస్ పంపుతూ యువతి ఫోటోలు ఆన్లైన్ ద్వారా సేకరించి డబ్బులు ఇవ్వాలంటూ యువతిని బ్లాక్ మెయిల్ చేస్తూ, డబ్బులు కావాలని అడగడంతో భయానికి గురైన యువతి ఆన్లైన్లో యాభై వేల రూపాయలు పంపించగా, దీనిని అలుసుగా తీసుకున్న అనిల్ కుమార్ తిరిగి డబ్బులు కావాలంటూ వేధిస్తూ ఇవ్వకుంటే ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించడంతో, విసిగిపోయిన యువతి ఫిర్యాదు చేయగా దామెర పోలీసులు కేసు నమోదు చేసి, కక్కెర్ల అనిల్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు తెలిపారు.వీరి వెంట ఎస్ ఐ కొంక అశోక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# టేకుమట్లలో గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

### తహసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం

### సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

టేకుమట్ల నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లాలు, నూతన మండలాలుగా ఏర్పాటులో భాగంగా టేకుమట్ల నూతన మండలం గా గత 9 సంవత్సరాల క్రితం ఏర్పాటయిందని, నూతనంగా ఏర్పాటైన మండలంలో తక్షణమే గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేసినట్లు సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి కి నూతనంగా ఏర్పడ్డ టేకుమట్ల మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కి సంబంధించిన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు మారేపల్లి మల్లేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలం ఏర్పాటు అయినప్పటి నుంచి అన్ని విధాల అభివృద్ధిలో ముందంజలో ఉందని, టేకుమట్లలో గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సుదూర ప్రాంతాలైన హనుమకొండ, వరంగల్, జమ్మికుంట, పరకాల లాంటి పట్టణాలకు వెళ్లకుండా టేకుమట్లలోనే విద్యను అభ్యసిస్తారని,



టేకుమట్లలో గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందని, టేకుమట్లలో గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యేంతవరకు వివిధ పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి సి కె పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్, డివైఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి భూక్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివి ప్యాట్, ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 04 మేజర్ న్యూస్: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా కేంద్రంలోని వివి ప్యాట్, ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాముకు వేసిన తాళం సీల్ పరిశీలించారు. అనంతరం బందోబస్తు, తనిఖీ రిజిష్టర్ లలో సంతకాలు చేశారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎఇఓ

జఫర్ గడ్, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: మొంథా తుఫానుతో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఏ ఈ ఓ శిరీష మండల కేంద్రంలోని పాతూరు లో రైతులతో కలసి వరి పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దెబ్బతిన్న పంట వివరాలను ఉన్నత అధికారులకు పంపించి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, కుల్ల రాజు, మంచాల శ్రీను, మంచాల సింహాద్రి, నల్లబోయిన రమేష్, అశోక్, మేకల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల లో ఉన్న ప్రతీ విద్యార్థి వివరాలు యూ డి ఐ ఎస్ ఈ ప్లస్ లో నమోదు చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



వాజేడు నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య; మండలంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ వాజేడు నాగారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజవతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో ఉండే ప్రతి విద్యార్థి వివరాలు యూ డి ఐ ఎస్ ఈ ప్లస్ లో నమోదు చేయాలని అంతే కాకుండా డి ఎస్ ఈ ఎఫ్ ఆర్ ఎస్ టీచర్లు మరియు విద్యార్థులు యొక్క హాజరు 100% కు ఉండే విధంగా చూడాలని ఆయా యజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పాఠశాల లో విద్యార్థుల వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా అందజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనందరావు స్ట్రాంగ్ టీచర్ జయేంద్ర రావు ఎం ఐ ఎస్ సి ఓ నరేష్ సీఆర్పీ వెంకటేశ్వర్లు శ్రీను పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ కాంగ్రెస్ నేతలు

వరంగల్ లీగల్ :నవంబర్ 4: మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున మంత్రి సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం షేక్ పేట లో వరంగల్ కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడప గడపకు ప్రచారం నిర్వహించగా ప్రజలనుండి విశేష స్పందన వచ్చిందని వరంగల్ కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో వరంగల్ జిల్లా లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్, కార్పొరేటర్ బస్వారాజ్ కుమార్, పీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, యువజన నాయకులు చిన్న పటేల్, నాయకులు తిరునగిరి వెంకన్న,జన్ను ఆనంద్,సతీష్,రాజు మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.









## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

చిట్యాల, నవంబర్ 4 మేజర్ న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉద్దేశమని శ్రీరామ్ రఘుపతి తెలిపారు. పాఠశాలల స్థాయిలో ఈ నెల 7వ మండల స్థాయిలో ఈ నెల 21న పరీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధులు వేల్పుల రాజు, రాధాకృష్ణ, మండల కన్వీనర్ సూదం సాంబమూర్తి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కూచనపల్లి శ్రీనివాస్, సాంబారు రామనారాయణ, నీలిమ రెడ్డి, సరళ దేవి , విజయలక్ష్మి, మోరిశెట్టి సుజాత తుమ్మ మౌనిక, బుజ్జమ్మ, మురారి కల్పన, గడ్డం శంకర్, ఉస్మానాలి, తుమ్మ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## జాదురావుపేట యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



కాటారం, నవంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మండలంలోని జాదురావుపేట యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం నియమకం చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ తెలిపారు. అధ్యక్షునిగా అరికిళ్ళ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కోట రవి,ఉపాధ్యక్షులుగా దుర్గం అజమ్,కార్యదర్శిగా కుదుదుల శివసాయి,కోశాధికారి గుండం మహేష్,అధికార ప్రతినిధిగా దుర్గం దినేష్,ప్రచార కమిటీ కన్వీనర్ గోమాస మనోజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అరెళ్ల సదానందం, అబ్దుల్ మజీద్, బొద్దుల సతీష్, బొల్లంపెల్లి శంకర్ గౌడ్, అనుమల తిరుపతి, ఖిఛి సెల్ అధ్యక్షులు దుర్గం విజయ్, అరికిళ్ల శంకరయ్య, దుర్గం మహేష్,అడ్డురి రాకేష్, గద్దల రాజబాపు,గొడ్ల శ్రీనివాస్,బొల్లంపెల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చీకట్ల సిరోజ్ గౌడ్, మారగొని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి అందజేత

### పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మల్హర్, నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : మంథని నియోజకవర్గంలోని మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తిప్పినవేన పద్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించగా మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. రెండున్నర లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### కోట గుళ్ళ దీపోత్సవానికి

## నూనె క్యాన్ల వితరణ



గణపురం రూరల్ నవంబర్ 04 మేజర్ నువ్వు సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో బుధవారం నిర్వహించే దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కుమారుడు లండన్ వాసి మామిండ్ల మౌనిక, రఘు చందర్ గౌడ్ లు, శ్రీ బాలాజీ వెల్డింగ్ వరక్స్ నిర్వాహకులు బాలాజీ సరోజన రాజయ్య దంపతుల కుమారులు బాలాజీ కిరణ్ వినీషా నవీన్ లు ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామ వాస్తవ్యులు పొలం సమ్మయ్య, సంతోష, అశోక్, మౌనిక దంపతులు గణపురం సాయి రత్న ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్ నిర్వాహకులు ఓ ల్లాల లక్ష్మి రాంబాబు సంధ్య కుమారులు అభిరామ్ అర్జున్ రామూ నూనె క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు దీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గంగారం గ్రామంలో విషాదం

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



కాటారం, నవంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: ఓ యువకుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన కాటారం మండలం గంగారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చల్ల దేవేందర్ రెడ్డి (36) వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. మంగళవారం ఇంటి ఆవరణలో విద్యుత్ మోటర్ రిపేరింగ్ చేస్తుండగా షాక్ కొట్టింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే దేవేందర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దేవేందర్ మృతితో గంగారం గ్రామంలో విషాదం నెలకొంది. చేతికి అంది వచ్చిన కొడుకు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మిన్నూరుగా విలపించారు..

## వైన్ షాప్ లను మార్చాలని తహశీల్దార్ కు వినతి



చిట్యాల నవంబర్ 4, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బస్టాండు, పాఠశాలల సమీపంలో ఉన్న వైన్స్, బెల్ట్ షాపులను తొలగించాలని మంగళవారం స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. వీసీకే రాష్ట్ర యూత్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న షాప్ లను తొలగించి వేరే చోటకి తరలించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

### దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలి

జఫర్ గడ్, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తాసిల్దార్ రాజేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్. పంట నష్టపోయిన రైతులను జిల్లా వ్యవసాయ అధికారులు వచ్చి, పంట నష్టాన్ని పరిశీలించి వివిధ రకాల ఆంక్షలు పెట్టి నష్టపరిహారం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పంటవ నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టం పై సమగ్ర విచారణ చేపట్టి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. వాగులు వంకలు, దగ్గర పంట నష్టపోయిన రైతులను మాత్రమే చూడడం జరుగుతుంది. అలాకాకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పత్తి పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 60 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపించి రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. అలాగే మండలంలో తుఫానుతో రోడ్లు కోతలకు గురైంది వెంటనే వాటిని మరమత చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు నక్క యాకయ్య, ముక్కెర రాజు, నల్ల తీగల శ్రీను, నాయకులు పెద్ద రాములు, మూడుకే కొమురయ్య, ఎండి శంషుద్దీన్, పులిగిల్ల నాగరాజు, అన్యపు ప్రభాకర్, కొంతం రఘుపతి, సుధాకర్, భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

### మంత్రి క్యాంపు కర్యాలయ ముట్టడికి

### ఎస్ఎఫ్ఐ నాయకుల యత్నం



ములుగు, నవంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాయుడు దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ములుగులోని మంత్రి కార్యాలయ ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కిరణ్ మాటలాడుతూ విద్యార్థులకు రావాల్సిన రీయింబ ర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రూ.9వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రావి తేజ, బలీశ్వర్, జస్వంత్, భాను, రాకేష్, భారత్, రత్నం, సురేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ఐఏఎస్ ల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 04 మేజర్ న్యూస్: శిక్షణ ఐఏఎస్ ల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరి పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు,మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహా ముత్తారం మండలం ములుగుపెల్లిలో పంచాయతిలలో పర్యటన ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాల్లో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీటు సాధించిన నవతేజ్



మొగుళ్ళపల్లి సెప్టెంబర్04 (మేజర్ న్యూస్ సూర్య ) మొగుళ్లపల్లి మండలంలో పర్లపెల్లి ఎస్వి విద్యాలయం చదువుతున్న మోరే నవతేజ్ ఎనిమిదో తరగతిలో నవోదయ సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి డైరెక్టర్ గుండారపు రాజు తెలిపారు ,.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గురుకుల విద్యాలయాలలో 38 మంది విద్యార్థులకు గాను 38 మందికి అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయలో వాడేజే మనస్విని ఏడవ తరగతిలో 8వ తరగతిలో గొర్రె నాగ తన్వితకు నవోదయ సీటు సాధించడం పాఠశాల2002 స్థాపించినప్పటి నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గురుకులాలో నవోదయలో అత్యధిక సీట్లు సాధించిన ఏకైక విద్యాసంస్థ అని పాఠశాలలో చదివినటువంటి అనేక మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అని అన్నారు పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నటువంటి పోషక మహాశయులు శ్రేయోభిలాషులకు మిత్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మాదరవేణి అశోక్ ,మాము నూరు రమేష్ ,నాగలక్ష్మి ,శ్రీలత, ప్రవళిక ,ప్రణీత ,సంధ్య, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మానేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ కె రవి కుమార్



మల్హర్,నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ కె రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు, మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరడంతో, ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతు గరిష్ట స్థాయికి చేరడంతో మంగళవారం స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, మత్స్యకారులు, రైతులు మానేరు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ హెచ్చరికలు మానేరు నదికి వరదలు ఉన్నన్ని రోజులు వరకు వర్తిస్తాయని పేర్కొన్నారు.

## జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ కు సర్వం సిద్ధం

### ఈనెల 6 నుండి 8 వరకు జరగనున్న 11వ జోనల్ క్రీడా పోటీలు



రాయపర్తి,నవంబర్ 4(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి 8 జరగబోయే 11వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ కు కావలసిన ఏర్పాటన్ని సర్వం సిద్ధమైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీటికి సంబంధించిన ఏర్పాట్లను కళాశాల పీడీ,పీఈటీ లు పరిశీలించారు.ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు గ్రౌండ్ తో పాటు కావలసిన అన్ని అవసరాలను పూర్తి చేసినట్లు తెలిపారు.దీనిని జెడ్ వో విద్యా రాణి,డిసిఓ అపర్ణ జోనల్ కు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నరన్నారు.

## మడేలయ్య స్వామి ఆలయానికి విరాళం



రాయపర్తి,నవంబర్ 4(మేజర్ న్యూస్ సూర్య) మండలం లోని మైలారం గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవం మడేలయ్య స్వామి గుడి మౌలిక వసతుల కల్పనకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 20 వేల రూపాయలను మంగళవారం అయల కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతాకుల మధుకర్ రెడ్డి, లేతాకుల మహేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, నరేష్ నాయుడు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, సురేందర్ రెడ్డి,గూడెల్లి వెంకటయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

## డిప్యూటేషన్లతో ఎవరికి లాభం.. ?

## విద్యార్థులకా ?ఉపాధ్యాయులకా ?

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వరంగల్ జిల్లా

గీసుగొండ నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులకు అనుగుణంగా సర్దుబాటు చేసే డిప్యూటేషన్లు విద్యార్థుల కంటే కొందరు ఉపాధ్యాయులకు వరంగా మారిందని యూఎస్పిసి నాయకులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా టి.ఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్,టి.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్,డిటిఎఫ్,జిల్లాఅధ్యక్షులు తాటికాయల కుమార్,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల గోవిందరావు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాదరావు,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి,డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే యాకయ్యమాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి సర్ ప్లస్ (మిగులు)గా ఉన్న ఉపాధ్యాయులను, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి అవసరం ఉన్న పాఠశాలల్లోకి సర్దుబాటు చేసుకోమని ప్రభుత్వం 25 జీవోను తీసుకొచ్చిందని పేర్కొన్నారు.వరంగల్ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ విద్యార్థుల అవసరంగా కాకుండా ఉపాధ్యాయుల అవసరంగా,సౌకర్యంగా నగర ప్రాంతానికి అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారని,జిల్లా విద్యా శాఖ అధికారి, ఉన్నత అధికారులు స్పందించి అలాంటి అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేసి వారి యొక్క మాతృ పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేశారు .

### కొన్ని అక్రమ డిప్యూటేషన్లు వివరాలు

1.ఖానాపురం మండలం పిఎస్ బుధరావుపేట మండలం లోపల జరిపిన సర్దుబాటులో ఈ పాఠశాలకు అవసరం ఉందని ఇద్దరు ఉపాధ్యాయులను పంపి, ఆ పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయురాలని ఎయిడెడ్ పాఠశాల వెంకటేశ్వర,వరంగల్ కు ఇచ్చారు.ఇది నిబంధనలకు విరుద్ధం.2.జడ్పీహెచ్ఎస్ బుధరావుపేట లో ఇద్దరు గణిత ఉపాధ్యాయులు పనిచేస్తూ అక్టోబర్లో ఒక ఉపాధ్యాయుడు రిటైర్ అయ్యారు. మిగిలిన గణిత ఉపాధ్యాయురాలి ని ఎయిడెడ్ ఆంధ్ర బాలిక ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు. ఆ పాఠశాల లో గణితం బోధించుటకు ఉపాధ్యాయులు లేరు. కావున ఆ ఉపాధ్యాయురాలనితిరిగి పంపాలి.3. జడ్పీహెచ్ఎస్ వర్ధన్నపేట పాఠశాల 207మంది విద్యార్థులు ఉన్నారు ముగ్గురు జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఉంటే అందులో ఒక ఉపాధ్యాయురాలని మండల సర్దుబాటులో దమ్మన్నపేట హై స్కూల్ కి పంపారు. మిగిలిన ఇద్దరు నుండి వర్ధన్నపేట పాఠశాల కు అవసరం ఉన్నప్పటికీ, వేరే పాఠశాలల నుండి అడ్జస్ట్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, అదే పాఠశాల నుండి మరొక ఉపాధ్యాయురాలిని యుపిఎస్ బాంబే రైస్ మిల్ పాఠశాలకు పంపారు ఇప్పుడు వర్ధన్నపేట పాఠశాలలో జీవశాస్త్రం ఒక్కరే బోధిస్తున్నారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది విద్యార్థులు నష్టపోతున్నారు కావున ఆ ఉపాధ్యాయురాలని తిరిగి వెనక్కి పంపాలి.4.ప్రాథమిక పాఠశాల అశోక్ నగర్ నుండి యుపిఎస్ మనుగొండకు డిప్యూటేషన్ ఇచ్చారు. మళ్లీ ఇప్పుడు అదే ఉపాధ్యాయురాలని గీసుకొండకు పంపారు.5.రాయపర్తి మండలం ,40 మంది గల జడ్.పి.హెచ్.ఎస్ కొండాపురం పాఠశాలలో ఇద్దరు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఉంటే,అవసరమున్న జడ్పీహెచ్ఎస్ పెరికేడు పాఠశాలకు కొండాపురం నుంచి కాకుండా,178 మంది విద్యార్థులతో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ కొత్తూరు నుండి అడ్జస్ట్ చేసి, జిల్లా సర్దుబాటులో అదే జడ్.పి.హెచ్.ఎస్ కొండాపురం నుంచి నగర ప్రాంతమైన ఆంధ్ర బాలిక ఎయిడెడ్ పాఠశాలకు సర్దుబాటు చేశారు.ఇది విరుద్ధం.6.యుపిఎస్ ఎల్లాయిగూడెం, చిన్నరావుపేట నుండి ఆ పాఠశాలలో అవసరం ఉన్నను తెలుగు ఉపాధ్యాయురాలిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాదుకు డిప్యూటేషన్ ఇచ్చారు.7.ఎంపీపీ ఎస్ సుందరయ్య నగర్ పాఠశాల నుండి మిగులు ఉపాధ్యాయులు ఉన్నారని మండల పరిధిలో సర్దుబాటులో నరేంద్ర నగర్ పాఠశాలకు ఇద్దరు ఎస్ జి టి పంపి, ఇప్పుడు జిల్లా సర్దుబాటులో తీగరాజుపల్లి,సంగెం మండలం నుంచి ఒక ఉపాధ్యాయురాలిని,అదే సుందరయ్య నగర్ పాఠశాలకు అడ్జస్ట్మెంట్ చేశారు ఇది నిబంధనలకు విరుద్ధం.9.వర్ధన్నపేట మండలం ఎంపీపీ ఎస్ కాశగూడెం నందు ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తుంటే ,అందులో నుండి ఒక ఎస్జీటీ ఉపాధ్యాయురాలని అవసరం లేకున్నా ఉన్నత పాఠశాల మట్టేవాడకు డిప్యూటేషన్ ఇచ్చారు. ఇప్పుడు కాశగూడెం పాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలగా మారింది కావున ఆ ఉపాధ్యాయురాలని వెనక్కి పంపాలి.ఇవే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి నగర ప్రాంత పాఠశాలలకు అవసరం లేకున్నా ,ఆయా ఉపాధ్యాయుల సౌకర్యం కోసం డిప్యూటేషన్లు ఇచ్చారు.జిల్లాలో జరిగిన డిప్యూటేషన్లపై జిల్లా విద్యాశాఖ అధికారి వరంగల్ కి ప్రాతినిధ్యం చేసిన ఇప్పటివరకు వరకు స్పందించలేదని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి,ఆయా ఉపా ధ్యాయులను వారి మాతృ పాఠశాలలకు పంపాలని వారు కోరారు. లేనిచో అక్రమ డిప్టేషన్లు రద్దు అయ్యేంతవరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అధికారం ఇస్తే కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకుంది

**కేటీఆర్ అధికారం కోల్పోయినా అహంకారం తగ్గలేదు**

**కేటీఆర్ నీ చెల్లి కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పు**

**నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి**

**ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్,**

**100పడకల అస్పత్రి నిర్మాణపనులు ఏడాదిలో పూర్తి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, నవంబర్04,మేజర్ న్యూస్(సూర్య):నియజవర్గంలో 18నెల ల్లో 1400కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని మాజీఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫిస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మంగళవారం అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ 2026వరకు ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణాలను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలన, వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.. నవంబర్ 2026నాటికీ నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. భవనాలు నిర్మించడమే కాదు అన్ని వసతులతో కూడిన సౌకర్యలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 100పడకల అస్పత్రికి



అవసరమైన వైద్య పరికరాలు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, ఇతర అవసరలకు సంబంధించిన జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అస్పత్రి నిర్మాణం పూర్తి అయ్యే నాటికీ అన్ని వసతులు, సౌకర్యాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో అడిగిన వెంటనే కాదనకుండా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయని అందులో వివిధ పనులు ప్రారంభమై పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. 1400కోట్ల అభివృద్ధి పనులను 18నెలలలో పూర్తి చేసే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలకు అనుమతులు వచ్చాయని, ఇంకా వేలేరు, చిల్పూర్ లలో మండల కార్యాలయాలు, కొన్ని రోడ్లకు అనుమతులు రావాల్సి ఉందని త్వరలోనే మంజూరు తీసుకువస్తానని తెలిపారు. కొంత మంది అభివృద్ధి పనులకు అడ్డుతగిలే ప్రయత్నం చేస్తున్నారాని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో కలిసి రావాలని, సహకారం అందించాలని కోరారు. కేటీఆర్ అధికారం కోల్పోయినా అహంకారం తగ్గలేదని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ అహంభావంతో మాట్లాడటం సరికాదని సూచించారు. దేశానికే ఆదర్శవంతమైన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, ఇందిరమ్మ ఇల్లు, 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500బోనస్ వంటి పథకాలు కేటీఆర్ కళ్ళకు కనిపించడం విమర్శించారు. ఉద్యమం చేసిన పార్టీ అని ప్రజలు రెండు సార్లు అధికారం ఇస్తే కల్వకుంట్ల కుటుంబం తెలంగాణపైన పడి దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని,ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ముందుగా తన చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇంట్లో కుటుంబ సభ్యులనే ఒప్పించలేని స్థితిలో కేటీఆర్ ఉన్నాడని అన్నారు. కేటీఆర్ ముందు నీ ఇంటి వ్యవహారం చక్కదిద్దుకోని ఆతర్వాత ఇతరులను విమర్శించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పెర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డిఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 04 మేజర్ న్యూస్:కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్లో రెవెన్యూ, పంచాయ తీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్-1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అధికారులతో సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి



**బీసీ జేఏసీ డిమాండ్**

**కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేసిన నాయకులు**



భూపాలపల్లి టౌన్ నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: కామారెడ్డి బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ చేసి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో చట్టం చేయాలని, బీసీ సబ్ ప్లాన్ నిధులు 40 కోట్ల నిధులు వెంటనే రిలీజ్ చేయాలని బీసీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీసీ జెఏసి చైర్మన్ పైడిపల్లి రమేష్, యాదవ సంఘం జిల్లా ప్రెసిడెంట్ మేకల సంపత్, కో కన్వీనర్ బీర్ల గట్టయ్య,జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్, కో కన్వీనర్ జూగా బుచ్చయ్య, కుమ్మరి సంఘం జిల్లా ప్రెసిడెంట్ కొండపల్లి ఇస్తారి, చేపూరి ఓదెలు, బి బి చారి, జిల్లా కన్వీనర్ భాస్కరాచారి, సంక్షేమ శాఖ మంథని ఇన్చార్జ్ ముక్కెర వెంకటస్వామి, బీసీ జెఏసి మహిళ కన్వీనర్ మేకల రజిత, తాటి వెంకన్న, మహిళ కో కన్వీనర్ జంబోజు పద్మావతి, మండల కన్వీనర్ బత్తిని శంకర్, బేతోజు భరత్ కుమార్, జిల్లా కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు ఇటుకల రమేష్, గాలి సుధాకర్ యాదవ్, రాజయ్య యాదవ్, కనుక మల్లయ్య, దొమ్మటి రవీందర్, నాయకులు ఖండే రవి, మంద రమేష్, చిర్ర శ్రీకాంత్, కోర్రాల శ్యామ్, పంగ మహేష్, శకర్ నాని, కుర్రి స్వామినాద్, బోయిని ప్రసాద్, నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం,నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న చెకుముకి సైన్స్ సంబురాలు-2025 కు సంబంధించిన టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను మంగళవారం కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ ,ప్రధాన కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారు నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన,శాస్త్రీయ దృక్పథం పెంపొందించ టానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ప్రతీ సంవత్స రము జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తుందని,దీనిలో సైన్స్,మ్యాథ్స్ సంబంధిత సబ్జెక్టు ప్రశ్నలు ఉంటాయని, 8,9,10వ తరగతి వారికి పాఠశాల స్థాయిలో పరీక్ష వుంటుందని, దీనిలో భాగంగానే నవంబర్ 7న, పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహి ంచాలని అన్నారు. దీనికి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు. అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల లో శాస్త్రీయవైఖరులను పెంపొందిం చడానికి, సమాజంలో మూఢ నమ్మకాలు ప్రాల ద్రోలడానికి జన విజ్ఞాన వేదిక చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులను సిద్ధం చేయాలని సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయు లను చిర్ర యాకాంతం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి టెస్ట్ జిల్లా కన్వీనర్ సురేష్,మండల గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి,ఉపాధ్యక్షులు చందర్ , మండలశాఖ కోశాధికారి మోహనకృష్ణ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సదా నందం ,రాజేంద్రాచారి, ,రాములు, నాగేందర్, అలీ ,జె. వి. వి. సమతా కన్వీనర్ గనె పావన, పార్వతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు స్థిర ఆదాయం

## - ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన
## - పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. కోర్నిలియస్



దేవరుప్పుల నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయిల్ పామ్ పంటతో అధిక దిగుబడుల సాధించవచ్చని పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. కోర్నిలియస్ అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు, ప్రభుత్వ సబ్సిడీ, రైతులు పొందే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్, మొక్కలకి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఆయిల్ పామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుందని, మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలని తద్వారా చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుందని తద్వారా 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుందని ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చని ఐదు సంవత్సరాల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చని దీని వలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చని అన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పించడం జరుగుతుందని గేలలు ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చునీ మొక్కజొన్న, వేరుసెనగ, పప్పు, ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య పిఎసిఎస్ సీఈవో కృష్ణమూర్తి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ దేవరుప్పుల ఏఈఓ సాగర్ రైతులు సిహెచ్ సత్యనారాయణ నరసింహారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజమార్గం

## - మెగా స్పెషల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి
## - ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ నవంబర్ 04 మేజర్ న్యూస్(సూర్య): వివాదాలు వద్దు,రాజీ మార్గమే రాజమార్గమని, కాంక్ష దారులు తమ పెండింగ్ లో ఉన్న కేసులను రాజమార్గం ద్వారా పరిష్కారిం చుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 15 తేది వరకు జిల్లా కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మీపై కానీ, మీకు తెలిసిన వారిపై కానీ ఉన్న వివాదాస్పద కేసులను కోర్టుకు హాజరై రాజీ చేసుకుంటే, ఆ కేసులు పూర్తిగా కొట్టివేయడం జరుగుతుందని,ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ చేయదగిన కేసులు:యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు,ఇతర రాజీ చేయదగిన కేసులు మొదలైనవి,ఈ మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరి ంచుకొని కొత్త జీవితానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. ఫిర్యాదుదారుడు మరియు నిందితుడు (ఇంజరీ అయిన వారు) ఇద్దరూ తమ ఆధార్ కార్డు తీసుకుని కోర్టుకు హాజరు కావాలని,పూర్తి సమాచారం కోసం మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని అన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - వైద్యాధికారి కవిత







దంతాలపల్లి,నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల మొంథా తుపాన్ కారణంగా గ్రామాల్లో చేరిన మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డ గ్రోత్ గమనించి తల్లులకు పలు సూచనలు ఇవ్వాలన్నారు. రక్తపోటు, మధుమేహం,క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు.ఆశా వర్కర్లు అవగాహనతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని అన్నారు.కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు,పల్లె దవాఖాన డాక్టర్ వాణి,ఎంఎల్హెచ్పిలు వెంకటేష్, అవినాష్,హెల్త్ సూపర్వైజర్లు సాయి కృష్ణ,భీమా నాయక్, మంగమ్మ,సుజాత,రాధా టిబి నోడల్ సూపర్వైజర్ చలపతిరావు,ఏఎన్ఎంలు సుభద్ర, స్వప్న, విజయ,కవిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా ప్రభావం అధికారులతో తహసిల్దార్ సమీక్ష

- గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి
- ధాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి
- రాబోవు విపత్తులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి
- అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి





దంతాలపల్లి,నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలో మొంథా తుపాన్ ప్రభావంతో డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లాన్ పై తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి వివిధ శాఖల మండల ఉన్నతాధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ అధ్యక్షతన మంగళవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తుఫాను ప్రభావం ద్వారా జరిగిన నష్ట నివారణ కోసం,రాబోవు విపత్తులను ఎదుర్కోవడానికి తీసుకోబోయే చర్యల గురించి చర్చించి వివిధ శాఖల నుండి నివేదికలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతల సమయం కావడం పలుచోట్ల కళ్ళల్లో దాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, చెరువులు కుంటలు వాగులు, ఉప్పంగి ప్రవహిస్తున్నందున నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షం నీరు నిల్వ ఉండి దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పారిశుద్ధ సిబ్బంది ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాము ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనుటకు రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్,ఆర్ అండ్బి,వ్యవసాయం, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యం,పోలీస్ సిబ్బంది సమన్వయంతో సాగాలని తహసిల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సై పిల్లల రాజు,ఎంపిఓ అప్సర్ పాషా,ఎంఈఓ శ్రీదేవి, వ్యవసాయ అధికారి వాహిని,ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏపిఎం సంజీవరావు,ఏపీఓ మంగమ్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,జిపిఓలు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పంట నష్టపరిహారాన్ని వెంటనే అందించాలి

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్

పెద్దవంగర, నవంబర్ 4, (సూర్య న్యూస్): తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని ఇవ్వాలని బిజెపి జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు రంగురాము గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి అద్యక్షతన నిర్వహించిన సమావేశానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి ప్రజలు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నారని, మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయికి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ





ఈనెల 06 తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశం తదనంతరం పెద్దవంగర మండల పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించారు.ఈసమావేశంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఆనంద్,వెంకన్న ,కార్యదర్శి సుధాకర్,మండల నాయకులు కిరణ్, గణేష్, బాలు, ప్రసాద్, రాములు, రాజు పాల్గొన్నారు.

# సంఘ అప్పులకు సంబంధం లేకుండా నా జీతం ఇవ్వండి



భీమదేవరపల్లి, నవంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య) : గత సంవత్సరం నుండి నిలిపేసిన తన జీతాన్ని ఇవ్వాలని ముల్కనూర్ ఎస్బీఐ శాఖ పరిధిలో పనిచేస్తున్న బ్యాంక్ మిత్ర మాడుగుల అనూష ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం ఏపిఎం వేణుకు ఆమె వినతిపత్రం అందజేసింది. గత 18 నెలలుగా గ్రామంలో సిఎస్పీ పాయింట్ నిర్వహిస్తున్న అనూష, శాంతి గ్రామైక్య మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతోంది. సంఘ సభ్యులు బ్యాంకు లింకేజీ అప్పులు సకాలంలో చెల్లించకపోవడంతో, ఎస్బిఐ మేనేజర్ నాగరాజు తన జీతాన్ని నిలిపివేశాడని ఆమె ఆరోపించింది. తన అకౌంట్‌లో ఉన్న సుమారు రూ.1.70 లక్షలను కూడా హోల్డ్ చేసి ఇవ్వడం లేదని వాపోయింది. తన బాధను ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేకుండా మేనేజర్ ప్రవర్తిస్తున్నాడని అనూష తెలిపారు. జీతం అందక కుటుంబ సమస్యలు అధికమయ్యాయని, నా జీతానికి, సంఘ అప్పులకు ఎలాంటి సంబంధం లేదని, వెంటనే జీతం విడుదల చేయాలంటూ పత్రికా ద్వారా ఆమె విన్నవించుకుంది.

# శాశ్వత ఏఈఓ నియమించి రైతుల కష్టాలను వెంటనే తీర్చాలి

## - యాసం రమేష్




నెల్లికుదురు నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య) శాశ్వత ఏఈఓ లేక రైతులు పంట నమోదు చేయక పండించినపంట అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యాసం రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నైనాల క్లస్టర్ కు శాశ్వత ఏ ఈ ఓ ను నియమించాలని కోరుతూ జిల్లా వ్యవసాయ అధికారికి జిల్లా కార్యాలయంలోఏ డిఏ మురళికి నైనాలమాజీ రైతు బందుసమితి అధ్యక్షులు యాసంరమేష్ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నైనాల క్లస్టర్ కుఏ ఈ ఓ లేకపోవడం వలన క్లస్టర్ పరిధిలోని రైతులు ఇంతవరకు పంటల నమోదు చేసుకోకపోవడం వలన పండించిన పంటలు అమ్ముకోవడానికి తీవ్రఇబ్బందులుపడే పరిస్థితి ఉందన్నారు. అంతేకాక ఇటీవల మెంథా తుఫాన్ ప్రభావంతోకురిసిన వర్షాలకు పంట నష్ట పోయిన రైతుల సర్వే రేపటితో ముగుస్తున్నందున ఇప్పటివరకు క్లస్టర్ పరిధిలో సర్వే ఏ అధికారి కూడా సర్వే మొదలు పెట్టనందున పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందె పరిస్థితి లేదనికావున వెంటనే శాశ్వత పద్దతిలో ఏఈఓ ని నియమించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నైనాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆవుల సాయిమల్లు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ

# కార్యదర్శి దౌర్జన్యం

**- నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటున్న నాగిరెడ్డిపల్లి కార్యదర్శి రాధాకృష్ణ**

**- మాకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మునిగడప విజేందర్**



బచ్చన్నపేట నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి, కారోబార్ దౌర్జన్యం ముదిరింది. భూ యజమాని మునిగడప విజేందర్ తన అనుమతి లేకుండా స్వంత భూమిలో డ్రైనేజీ కాలువ తవ్వించారని, తన కుటుంబాన్ని అవమానపరిచారని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.విజేందర్ (42), తండ్రి మోహన్, కూలీ వృత్తితో జీవనం సాగిస్తున్నాడు. గత 12 ఏళ్లుగా తన తాత వారసత్వ భూమిలో ఇంటిని నిర్మించుకుని నివసిస్తున్నట్లు వివరించాడు. ఆ భూమిలో గత 40 ఏళ్లుగా ఎలాంటి కాలువలు లేవని తెలిపారు.గత సంవత్సరం కార్యదర్శి రాధాక్రిష్ణ, కారోబార్ గొల్లపల్లి బాబు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నా ఇంటి వెనుక భాగంలో కాలువ తవ్వించారు. నేను అడగగా మట్టి పోసి పూడ్చుకోవచ్చని చెప్పారు. అందుకే 5 టిప్పర్ల మట్టి పోసి పూడ్చుకున్నాను,అని విజేందర్ చెప్పారు.కానీ ఇటీవల నవంబర్ 2న కారోబార్ బాబు మళ్లీ జెసిబీతో కాలువ తవ్వించారని, తాను ఫోన్ చేసినా స్పందించలేదని విజేందర్ వాపోయారు.తరువాత కాలువ పూడ్చుతానని హామీ ఇచ్చి తప్పించుకున్నారు,అని పేర్కొన్నారు.నవంబర్ 4న కాలువను బిటి రోడ్డు వరకు తవ్విస్తుండడాన్ని గమనించి ప్రశ్నించగా కార్యదర్శి రాధాక్రిష్ణ నీవు ఎమ్ చేసుకుంటావో చేసుకో, నీకు భూమి ఎక్కడుందో చూపించు అంటూ అసభ్యంగా ప్రవర్తించాడని విజేందర్ ఆరోపించారు.నా భార్య, తల్లిపై బూతు మాటలు మాట్లాడుతూ, గ్రామంలోని కొంతమందిని మద్యం తాగించి మా మీద దాడికి ప్రోత్సహించారు," అని విజేందర్ కలెక్టర్ కి పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు.తన భూమిలో అక్రమంగా కాలువ తవ్వి, తన కుటుంబాన్ని అవమానపరచిన గ్రామ కార్యదర్శి రాధాక్రిష్ణ, కారోబార్ గొల్లపల్లి బాబు పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజేందర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామ కార్యదర్శి వివరణ ఇస్తూ నాగిరెడ్డిపల్లి గ్రామంలోని చివర ఉన్న డ్రైనేజీ పాయింటు వద్ద కొంతమంది వ్యక్తులు మట్టి పోయడం వలన మెయిన్ రోడ్డు నుండి వచ్చే డ్రైనేజీ నీరు నిలిచిపోయి రోడ్డు పైకి ప్రవహించే పరిస్థితి ఏర్పడింది దీని వల్ల గ్రామ ప్రజలకు దుర్వాసన దోమలు మలినజలాల వల్ల అసౌకర్యం కలుగుతుంది అని ఈ సమస్యను గుర్తించిన గ్రామస్తులు నన్ను సంప్రదించి ఫిర్యాదు చేశారు గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు నేను ఆ ప్రాంతాన్ని పరిశీలించి పరిస్థితిని స్వయంగా గమనించాను సమస్యను తక్షణం పరిష్కరించాలని ఉద్దేశంతోనే డ్రైనేజీ చివరి పాయింట్ నుండి పక్కన ఉన్న శ్రీ మామిడాల వ్యవసాయ భూమి అంచున జెసిబి సహాయంతో చిన్న కాలువ తీయడం జరిగింది ఈ చర్య ద్వారా డ్రైనేజీ నీరు సులభంగా ప్రవహించే మార్గం ఏర్పడింది మరియు రోడ్డుపై నిలిచిపోయిన మలిన నీరు తొలగించడం జరిగింది. ఇది గ్రామ ప్రజల ఆరోగ్యం శుభ్రత మరియు సామూహిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన చర్య మాత్రమే ఈ ప్రక్రియలో ఎవరిని దూషించడం కానీ అడ్డుకోవడం గానీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టడం గాని జరగలేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు పై అధికారులకు నివేదిక పంపించబడినది గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఎటువంటి విభేదాలు లేకుండా సహకారత్మక దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించడమే నా ఉద్దేశం అని నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ తెలియజేశారు.

# మొంథాతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- షరతు లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలి**

**- సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతిపత్రం**



పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల మెంథా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతుల పంటను అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలని, షరతు లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని సమగ్రంగా సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీధర్ గారికి అందజేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి మండలం లోని పలు గ్రామాల్లో రికార్డు స్థాయిలో పంటలు మునిగి కోతకు వచ్చిన వరిచేలు కిందపడి తీవ్రంగా నష్టపోయారని, ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని, తడిసిన ధాన్యాన్ని పత్తి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని వారు అన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్రంగా సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, పెండ్లి భాస్కర్, తోటరాజు, కరీం, పెద్దాపురం, సమ్మయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయురాలు

**- శోకసంద్రమైన రాజుల కొత్తపల్లి**



నెల్లికుదురు నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రాజులకొత్తపెల్లి గ్రామానికి చెందిన పూస రమేష్ సోమవారం రాత్రిగుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటనగ్రామంలోని ప్రతి ఒక్కరిని కాలిచివేసింది. మంగళవారంరమేష్ అంతక్రియలలో భాగంగా తన కుమార్తె సాహితితలకోరివి పెట్టడంతో బంధుగనంతో పాటు గ్రామస్తులందరూకన్నీరు మున్నీరై విలపించారు.

## వీరన్న బ్రహ్మోత్సవాల నిర్వహణకు 11న వేలం పాటలు



భీమదేవరపల్లి, నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో 2026 జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 11న ఆలయ పనుల టెండర్లు నిర్వహించనున్నట్లు ఈవో పి.కిషన్‌రావు మంగళవారం ఒక తెలిపారు.కొబ్బరికాయలు, పూజా సామగ్రి, గుమ్మడికాయలు, కోర మీసాలు, కొబ్బరి చిప్పల సేకరణతో పాటు బియ్యం, బట్టలు, పుట్నాలు, పేలాలు, తలనీలాలు, పార్కింగ్, పందిల్లు, లైటింగ్, తడకలు, వంట సామగ్రి, రంగుల పనులకు టెండర్లు పిలుస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు ఆలయంలో సంప్రదించాలని ఈవో సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రం పరిశీలన

**- ఎంపీడీవో విజయ**





దంతాలపల్లి,నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో విజయ మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల అభ్యసన సామర్థ్యాన్ని,చిన్నారులకు ప్రతిరోజు అందించే ఆహార పట్టిక మెనూను, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపిఓ అప్సర్ పాషా,కార్యదర్శి శ్రీధర్,అంగన్వాడీ టీచర్ పద్మ, కారోబార్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐల చేయూత

- ఎన్ఆర్ఐ దంపతులు రంగు అక్షయ - రాహుల్
- ఎన్ఆర్ఐ స్నేహితులు మోతి మనోజ్ మర్యాల హితేష్



లింగాలఘణపూర్ నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండలంలోని నాగారం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి రంగు రజిని సోదరుడు ఎన్ఆర్ఐ రంగు రాహుల్ అక్షయ వారి స్నేహితులు మోతి మనోజ్ మర్యాల హితేష్ లు కలిసి పాఠశాలలోని అన్ని తరగతి గదులకు సంబంధించి పెయింటింగ్స్ కోసం, ఇతర మౌలిక సదుపాయాల కోసం సుమారు 50 వేల రూపాయల విరాళంతో పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్ వేయించడం జరిగింది.అదేవిధంగా ఒకటవ, రెండవ తరగతిలకు సంబంధించి విద్యార్థులకు కృత్యాధార బోధనకు అనుకూలంగా ఉండే ఫర్నిచర్, టేబుల్స్, కుర్చీలు పాఠశాలకు అవసరమైన డ్రమ్స్ కూడా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా లింగాలఘణపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బిల్లా విద్యారాణి రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపాదించడం ముఖ్యం కాదు, అందులో ఎంతో కొంత సహాయం చేయడం అనేది ముఖ్యమని తెలిపారు. పాఠశాల బృందం అడగగానే తమవంతుగా పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్, ఫర్నిచర్ సమకూర్చిన రంగు రాహుల్ అక్షయ వారి స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా స్టాఫ్ మీటింగ్ లో మేము చర్చించుకున్నప్పుడు పాఠశాలకు కావాల్సిన పెయింటింగ్స్, ఇతర మౌలిక సదుపాయాలు మా సోదరుడు వారి స్నేహితుల ద్వారా నేను కల్పిస్తానని మాట ఇచ్చి పెయింటింగ్స్ వేయించిన రంగు రజిని వారి సోదరుడు రంగు రాహుల్ కు వారి స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమతి విద్యారాణి, పాఠశాల హెడ్మాస్టర్ మాధవీలత లతో పాటు ఉపాధ్యాయులు డి వెంకన్న, స్నేహలత, రంగు రజిని, సాగర్ లతో పాటు ఎస్ఎంసి చైర్మన్ శ్రీమతి కొత్తపల్లి పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు శాడ నవీన, కొత్తపల్లి అనూష,దాసరి రవి, కూరోజు సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- మాకుల కట్ట సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మరిపెడ,నవంబర్ 04,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తుందని, అందులో భాగంగానే మరిపెడ పట్టణంలోని మాకులచెరువు అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రూ .2కోట్ల నిధులతో సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని పనులను వెంటనే పూర్తి చేసి పట్టణ అభివృద్ధికి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రం లోని జిల్లా, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి, ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని మాకుల చెరువు ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. అత్యాధునిక పరిజ్ఞానంతో విద్యా బోధనలు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని నెలవారి షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్కరికి అందించాలని చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని, కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సామ్, మామ్, ఆరోగ్య వివరాలను నిత్యం క్షేత్రస్థాయిలో గమనిస్తూ వారికి కావలసిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్, అంగన్వాడీ కేంద్రాలలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్,టాయిలెట్స్ స్టడీ రూమ్స్ తరగతి గదులు స్టోర్ రూమ్ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.ఆయన వెంట స్థానిక తహసీల్దార్ క్రిష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయా ఆనంద్,సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# ఫోటోగ్రాఫర్‌కు రూ 10 వేల ఆర్థిక సహాయం



పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలో ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ చిలుముల్ల బాబు ఇటీవల అనారోగ్య రిత్యా ఆపరేషన్ చేసుకోగా, మంగళవారం పాలకుర్తిలో అతని ఇంటి వద్ద సహచర ఫోటోగ్రాఫర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి రూ 10వేల ఆర్థిక సహాయన్ని పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జిరాజు, జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్నూరి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన శ్రీనివాస్, మార్గం సతీష్, కొత్తూరి మధు, గుగ్గిల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా కాసోజు బ్రహ్మచారి నియామకం



పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ గా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన కాసోజు బ్రహ్మచారి నియామకమయ్యాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నకి,పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్,నార్త్ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్ లకు,పార్టీ కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపి నాకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిబద్ధతతో నిజాయితీగా పని చేస్తానని,నా తోటి సోషల్ మీడియా మిత్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీని,పార్టీ భావజాలాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# బయ్యారం వ్యవసాయ తనిఖీ కేంద్రంలో రైతుల నుండి సిబ్బంది చేతి వాటం

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 4. ఆరుగాలం శ్రమించి కష్టపడి



పని చేసిన రైతుకు బయ్యారం వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రం సిబ్బంది తనిఖీల పేరుతో చాలా ఇబ్బంది పెడుతున్నారని రైతుల ఆరోపిస్తున్నారు.మంగళవారం ఇల్లందు నుండి బయ్యారం వస్తున్న పత్తి లోడ్ చేసుకుని బొలెరో వాహనాలను బయ్యారం వ్యవసాయ తనిఖీ కేంద్రం వద్ద సిబ్బంది నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో వాహనానికి 1000 నుంచి 2000 రూపాయలు చెస్ కట్టాలంటూ వాహనాలను ఆపి సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తూ ఇబ్బందులు గురి చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నేరుగా రైతులు పత్తిని మిల్లులకు తీసుకొని వెళ్ళిన తర్వాత మ్యాచర్ పేరుతో మిల్లు వారు పత్తిని రిజెక్ట్ చేస్తే రైతులు చెస్ కట్టి నష్టపోవాలా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బయ్యారం వ్యవసాయ తనిఖీ కేంద్రం సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# అకాల వర్షం... ఆగమైన అన్నదాత..

**- హఠాత్తుగా కురిసిన భారీ వర్షంతో మార్కెట్ లో కొట్టుకుపోయిన మొక్కజొన్న**
**- బోరున విలపించిన రైతన్న**





కేసముద్రం,నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): తేమశాతం ఎక్కువగా ఉన్న మొక్కజొన్నలను కొనుగోలు చేయకపోవడం తో సంబంధిత రైతులు మార్కెట్ ఆవరణలో ఆరబోసుకోగా హఠాత్తుగా భారీ వర్షం కురియగా నీటి ప్రవాహ ఉధృతికి మొక్క జొన్నలు కొట్టుకుపోగా రైతులు బోరున విలపించిన సంఘటన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. మార్కెట్ కు రైతులు తమ మొక్కజొన్న పంటను విక్రయానికి తీసుకురాగా తేమశాతం ఎక్కువగా ఉన్నదని వ్యాపారులు, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేయలేదు. దీంతో సదరు రైతులు తమ మొక్కజొన్న పంటను మార్కెట్ ఆవరణలో అరబోసుకోగా మంగళవారం కురిసిన అకాల వర్షానికి కొంతమంది రైతుల మొక్కజొన్నలు తడిసి ముద్ద కాగా, మరికొంత మంది రైతుల మొక్క జొన్నలు నీటి ప్రవాహ ఉధృతికి కొట్టుకు పోయాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మార్కెట్లో విక్రయించి వచ్చిన నగదుతో అప్పులు తీర్చుకుందాం, తమ కుటుంబానికి అవసరమైన వాటిని కొనుక్కుందాం అనుకున్న రైతన్నల ఆశ అడియాశ అయింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నోటికాడికి వచ్చిన పంట తమ కళ్ళ ముందే నీటిపాలు కావడంతో తమకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన మొక్కజొన్నలను కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈనెల 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

**ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య**
**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ ఐఐటీ, నీట్ కాలేజ్**

హసన్ పర్తి, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య ). హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను మంగళవారం కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, సంతోష్, జి.అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మౌనిక,ఉమ పాల్గొన్నారు.




## అఖండ జ్యోతి ఏర్పాట్లను పరిశీలించిన సిఐ




పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాట్ల గురించి,అఖండ జ్యోతి వెలిగించడం గూర్చి, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ను మరియు అఖండ జ్యోతి వెలిగించే ప్రదేశాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్సై లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ లకు తెలియజేశారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి వచ్చే భక్తుల కోసం దర్శనానికి తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థాన సిబ్బందికి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి కానిస్టేబుల్ వెంకటరమణ, యాకయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు విప్లవ జోహార్లు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 4. :అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 4 న బాలాజీ పేటలో అమరుడు కామ్రేడ్ ఎర్రమళ్ళ ఎర్రన్న సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సభకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అమరుడు కామ్రేడ్ ఎర్రన్న స్మారక స్తూపం పై పార్టీ గ్రామ కార్యదర్శి కొత్త రామదాసు జెండా ఆవిష్కరించగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ బయ్యారం మండల కమిటీ సభ్యుడు గుడిబోయినరమేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు తోకల వెంకన్నలు మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సమ సమాజ స్థాపన ఏర్పడుతుందని,దున్నే వాడికే భూమి లభిస్తుందని అన్నారు.రాజకీయ సామాజిక,సంస్కృతిక అసమానతలు లేని సమాజం కోసం ఎందరో విప్లవ విప్లవయోధులు త్యాగధనులు తమ తుది శ్వాస వరకు పోరాడి ఆత్మ బలిదనాలు చేసిన అమరవీరులకు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి త్యాగాలబాటలో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతిఘటన పోరాటాలను ఉధృతం చేయాలని,ప్రజాయుద్ధ పందా, సాయిధ తిరుగుబాటు ద్వారానే సమ సమాజం సాధ్యమని ఆ మార్గంలో ప్రయాణించాలని అప్పుడు మాత్రమే అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వారం అవుతమని అన్నారు.ఈ సభలో రామచంద్రుల మురళి బండి ప్రభాకర్,ఎర్రమళ్ళ పెద్ద వెంకన్న,కుషిని వెంకన్న,భూక్యాగ్యామ, నిమ్మరబోయిన సహదేవ్,ఈడ పోయిన వీరభద్రం,భూక్య నాగేశ్వరరావు,లావుడియా గోవర్ధన్, బోడ కృష్ణ,ఎన్ని సురేష్,కొత్త అశోక్, కొత్త రాంబాబు, అల్లి వెంకన్న, ఈడబోయిన రామ చంద్రు, ఏర్ని అచ్చమ్మ, గుడిబోయిన వినోద, సురబోయిన లక్ష్మీ నారాయణ, బైగల్ల శ్రీను, పసునూటి మురళి,గుగులోత్ రామారావు,భీమ్లా. పాల్గొన్నారు.

## సింగరేణి విజిలెన్స్ చీఫ్‌నీ కలిసిన భూక్య ప్రవీణ్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 4 : బయ్యారం మండల కేంద్రానికి చెందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఐఆర్ఎస్ అధికారి బి.వెంకన్నను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యల గురించి మాట్లాడినట్లు తెలిపారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ దీక్షను జయప్రదం చేయండి



## – బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి

పాలకుర్తి నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల ఆరో తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారి నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రం లో భారతీయ బీజేపీ పాలకుర్తి మండల కార్యవర్గ సమావేశం సోమేశ్వర వేడుకల మందిరం లో బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారు అని, అలవి కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు , మామిండ్ల వెంకన్న,పబ్బ సంతోష్, మండల కార్యదర్శి ఈర్ల రాజు, నాయకులు శంకర్ ,కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సహాయం



తరిగొప్పుల నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : చిల్పూర్ మండల కొండాపూర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ ముత్యాల సురేష్ సోమవారం రోజున హత్యకు గురై మరణించాడు జనగాం జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యత్వం 461 ఉన్నందున మంగళవారం రోజున జిల్లా కమిటీ తరుపున సురేష్ సభ్యులను పరామర్శించి దహన సంస్కారంలుకు 10వేల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఉపాధ్యక్షులు కర్ణకంటి నాగరాజ్ కుమార్ చిల్పూర్ మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు వద్దుల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సోమ రవికుమార్ మండల్ ఉపాధ్యక్షులు అకోజు పున్నం చారి ఫోటోగ్రాఫర్లు అన్నం సంతోష్,కనకం రఘు, కొయ్యడ శ్రావణ్, కనకం ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





హసన్ పర్తి, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య) : హసన్ పర్తి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ బి.సునీత అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో (డి.ఐ.ఈ.ఓ) ఇన్చార్జి ఆర్.జె.డి మల్టీ జోన్ 1 ఏ.గోపాల్, కళాశాల అభివృద్ధి కమిటీ (సి.డి.సి) ఛైర్మన్ చకిలం, రాజేశ్వర్ రావు, జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాల భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథి గోపాల గోపాల్ మాట్లాడుతూ.. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మంచి మార్కులు సాధించుటకు గాను సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదని, ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ప్రోత్సాహంతో అందరూ రాణించాలన్నారు. మంచి ర్యాం కులు సాధించి, రాష్ట్రంలో మరో మారు స్టేట్ ర్యాంకు సాధించాలని, ఈహసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తలమాణికంగా చేయాలని చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఉర్రూతలూగించాయి.

# బి.వి.పి ఆధ్వర్యంలో విద్యార్థుల క్విజ్ పోటీలు



హసన్ పర్తి, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య) : భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న శుక్రవారం పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ కార్యదర్శి కే సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో నిర్వహించే క్విజ్ పోటీలు రెండు భాగా లుగా ఉంటాయన్నారు. 6,7, 8 తరగతి విద్యార్థులను జూనియర్లు గాను 9, 10 వ తరగతి విద్యార్థులను సీనియర్లుగాను పరిగణిస్తారన్నారు. ప్రశ్నలు బీవీపీ అందజేసిన పుస్తకాల నుండి అడుగు తారని సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నుండి జూని యర్స్ విభాగంలో ఇద్దరు సీనియర్స్ విభాగంలో ఇద్దరు ఎంపిక చేసి 7 న ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన జూనియర్స్ సీనియర్స్ టీమ్లు 9న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారన్నారు. ఇతర వివరాలకు కన్వీనర్ పలి వెల వివేకానంద ప్రసాద సెల్ నెంబర్ 9000001196 ను సంప్రదించాలన్నారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం

## – ఏపిఎం వేణు



భీమదేవరపల్లి, నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): మహిళలు కుట్టు మిషన్ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఏపిఎం వేణు అన్నారు. మండల కేంద్రంలోని భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధ్యమని పేర్కొన్నారు. దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి ఆర్థికంగా బలపడాలని సూచించారు. మార్కెట్ లో ప్రస్తుతం ఆకర్షణీయమైన డిజైన్ డ్రెస్సులకు మంచి డిమాండ్ ఉందని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆధునిక డిజైన్లతో దుస్తులు తయారు చేసి ఆదాయం పొందాలని మహిళలకు సూచించారు. నాబార్డ్ సహకారంతో గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తుండటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సదానందం, అశోక్, కర్ణాకర్, అధ్యక్షురాలు షబానా, మహిళలు పాల్గొన్నారు.

# గురుకులంలో పార్ట్ టైం టీచర్ ఉద్యోగాలు



ఇనుగుర్తి, నవంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి పార్ట్ టైం టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిజిటి ఇంగ్లీష్ టీచర్ స్థానానికి ఎంఏ ఇంగ్లీష్ తోపాటు బిఎడ్ మరియు హిస్టరీ జూనియర్ లెక్చరర్ స్థానానికి ఎంఏ హిస్టరీ తోపాటు బిఎడ్ విద్యార్హతలు ఉండి ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలు తీసుకొని డెమో ఇవ్వడానికి ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల యందు హాజరు కావాలని అన్నారు.

# తాడిచెట్లు నరికితే చర్యలు తప్పవు

## – ఎక్సైజ్ సీఐ భాస్కరరావు






తరిగొప్పుల నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : అనుమతులు లేకుండా తాడి చెట్లను నరకరాదని ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు అన్నారు ఇటీవల తరిగొప్పుల మండల కేంద్రంలో ఓ వ్యక్తి తాడి చెట్లను నరకగా అతనికి తాడి చెట్లను నరకడం వలన గీత కార్మికులు వారీ ఉపాధి కోల్పోతారని వారికి తెలిపారు మీ వ్యవసాయ క్షేత్రంలో తాడి చెట్ల తొలగించాల్సి వస్తే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి అనుమతి తీసుకుని చెట్ల నరకాలని వారూ సూచించారు మండలంలో ఎవరైనా అనుమతులు లేకుంటే చెట్లు నరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్








పెద్దవంగర: నవంబర్ 4: (సూర్య న్యూస్ ) : రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు.ఖరీఫ్ (రబీ) సీజన్ 25-26, ధాన్యం కొనుగోళ్లలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో రైతు వేదిక నందు జిల్లా సహకార శాఖ, సివిల్ సప్లై శాఖ,పెద్దవంగర, తొర్రూరు తహసీల్దారులు, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు నిర్వహణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ 25-26, సీజన్లో ధాన్యం సేకరణ, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రవాణా, కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లు, జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసే ధాన్యాన్ని రవాణా చేసే విషయంలో రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పగడ్బందీగా చర్యలు తీసుకుని ముందుకు సాగాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు.సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, తదితర ఏజెన్సీల ద్వారా ఏర్పాటుచేసిన కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల అంశం రైతులకు పూర్తి అవగాహన కల్పించి రైతులను చైతన్యపరిచాలన్నారు.ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం రవాణా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యాన్ని పరిరక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకుంటున్న చర్యల గురించి హాజరైన సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రైతులతో ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, పెద్దవంగర తాసిల్దార్ మహేందర్, తొర్రూర్ తహసిల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్, ఏ ఈ ఓ లు యశస్విని రాజు స్థానిక రెవెన్యూ, సహకార, వ్యవసాయ, పౌరసరఫరాలు, రైస్ మిల్లర్లు కాంట్రాక్టర్స్, హమాలీలు , రైతులు తదితరులు పాల్గొన్నారు

# రాజీమార్గమే రాజమార్గం

- మెగా స్పెషల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్




కొత్తగూడ నవంబర్ 04 మేజర్ న్యూస్(సూర్య) : వివాదాలు వద్దు,రాజీ మార్గమే రాజమార్గమని, కక్ష దారులు తమ పెండింగ్ లో ఉన్న కేసులను రాజమార్గం ద్వారా పరిష్కారించుకోవాలని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 04 నుండి 15 తేది వరకు జిల్లా కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మీపై కానీ, మీకు తెలిసిన వారిపై కానీ ఉన్న వివాదాస్పద కేసులను కోర్టుకు హాజరై రాజీ చేసుకుంటే, ఆ కేసులు పూర్తిగా కొట్టివేయడం జరుగుతుందని,ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ చేయదగిన కేసులు:యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు,ఇతర రాజీ చేయదగిన కేసులు మొదలైనవి,ఈ మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించుకొని కొత్త జీవితానికి శ్రీకారం చుట్టాలని సూచించారు.ఫిర్యాదుదారుడు మరియు నిందితుడు (ఇంజరీ అయిన వారు) ఇద్దరూ తమ ఆధార్ కార్డు తీసుకుని కోర్టుకు హాజరు కావాలని,పూర్తి సమాచారం కోసం కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ ఐ రాజ్ కుమార్ అన్నారు.

# శ్వేతార్క దేవాలయం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



కాజీపేట నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని విష్ణుపురం కాలనిలో కొలువైన్న స్వయంభూ శ్రీ శ్వేతార్కమూల గణపతి దివ్య క్షేత్రం లో కార్తీక మాసం సందర్భంగా ఉదయం మరియు సాయంత్రం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, శివభిషేకము, జ్వాలా తోరణం నిర్వహణ, ప్రత్యేక పూజ కార్యకర్తలు నిర్వహించబడును అని దేవాలయ కార్యనిర్వాహకులు అన్నారు. సత్యనారాయణ వ్రతం, శివభిష్యేకం చేయించుకునే భక్తులు ముందుగా దేవాలయ సిబ్బంది కి తెలియ జేయడంవలన పూజా ద్రవ్యములు అందించడానికి సులువుగా ఉంటుందని తెలియజేశారు. దేవాలయంలో కార్తీక దీపాలు వెలిగించుకోవాలనుకున్న భక్తులు 365 వత్తులు, ఆవు నెయ్యి, శివ తైలం, నువ్వుల నూనె, వన తైలం, పిండి ప్రమిదలు, ఆవు పిడకలు, విడి పువ్వులు, ఒక పూలదండ, సాధ్యమైన వారు 58 దీపాల ప్రమిదలు తీసుకొని వచ్చి జ్వాలా తోరణం కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా దేవాలయ సిబ్బంది తెలిపారు.

# ఏటీఎం సెంటర్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కాజీపేట ఎస్ హెచ్ ఓ సుధాకర్ రెడ్డి



కాజీపేట నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారు కాజీపేటలోని విద్యానగర్ కాలనీకి చెందిన దావ కల్పన కాజీపేట పోస్ట్ ఆఫీస్ పక్కనే ఉన్న యూనియన్ బ్యాంక్ ఎటిఎంలో డిపాజిట్ మిషన్ ద్వారా డబ్బు జమ చేయుటకు వెళ్ళగా ముందుగానే ఏటీఎం సెంటర్లో ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తి కల్పనకు సహాయం చేస్తున్నట్లుగా నటించి తన కార్డును తీసుకొని వేరే డెబిట్ కార్డును దావా కల్పనారు ఇచ్చి ఆ గుర్తు తెలియని వ్యక్తికి వెళ్లిపోయాడు. బాధితురాలు కల్పన దీనిని గమనించక ఇంటికి వెళ్ళిపోయింది. కొద్దిసేపటికే 10,000 రూపాయలు బాధితురాలు అకౌంట్లో నుంచి విత్ డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది అప్పటికే బ్యాంకు సమయం అయిపోగా మరుసటి రోజు ఉదయం బ్యాంకు కి వెళ్లాలి అనుకుంది. కానీ, ఆ లోపే యూనియన్ బ్యాంకు నుంచి మరో మెసేజ్ వచ్చింది 45 వేల రూపాయలు. వెంటనే అప్రమత్తమైన బాధితురాలు ఆన్లైన్ ద్వారా తన డెబిట్ కార్డ్ ని బ్లాక్ చేయించి. వెంటనే కాజీపేట పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయగా, ఎస్సై బి శివ క్రైమ్ నెంబర్ 273/2025 గా, యు/ఎస్ 318(4), 303(2) బి ఎం ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సంఘటనకు స్పందించిన సీఐ రెడ్డి వై సుధాకర్ రెడ్డి బాధితురాలిని పిలిచి వివరాలు తెలుసుకొని, బ్యాంక్ తెరిచిన వెంటనే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తో మాట్లాడి సిసి ఫుటేజ్ ఆధారంగా బాధితురాలిని మోసం చేసిన గుర్తుతెలియని వ్యక్తిని త్వరలో పట్టుకొని బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ప్రజలకు కాజీపేట ఎస్ హెచ్ ఓ గా సూచిస్తూ ప్రజలు ఏటీఎం సెంటర్లకు వెళ్ళినప్పుడు, డబ్బులు తీసేటప్పుడు గాని డిపాజిట్ చేసేటప్పుడు కానీ గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మనకు ఏటీఎం కార్డులను ఉపయోగించడం తెలియకపోతే వీలైనంతవరకు పరిచయం ఉన్న వ్యక్తుల సహాయం తీసుకోవాలని, తప్పని పరిస్థితుల్లో గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా సహాయం తీసుకున్నట్లయితే ఆ వ్యక్తులను గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు. దావా కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నాము త్వరలోనే దర్యాప్తు పూర్తి చేసుకుని బాధితురాలికి న్యాయం చేస్తామని సిఐ వై సుధాకర్ రెడ్డి బాధితురాలుకు హామీ ఇచ్చారు.

## అకాల వర్షాల నేపథ్యంలో సీసీఐ పత్తి

# కొనుగోలు రైతులకు అందని ద్రాక్షేనా

- తేమ అధికంగా ఉందని రైతుల పత్తిని రిజెక్ట్ చేస్తున్న సీసీఐ అధికారులు
- రైతులు విధి లేని పరిస్థితిలో 5000 నుండి 6000కు పత్తి అమ్మకాలు
- రైతులను మిల్లులు వ్యాపారస్తులు నిలువు దోపిడి



నడికూడ నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : కష్టపడి పండించిన పత్తి రైతులకు మద్దతు ధర లభించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ మార్కెట్లు పత్తి మిల్లులలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల మూలంగా పత్తి తేమ అధికంగా ఉండడం పత్తి అమ్మకం కోసం వ్యవసాయ మార్కెట్ కు తీసుకొని వస్తే తేమశాతం అధికంగా ఉందని రైతుల పత్తిని కొనుగోలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పత్తిలో తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉన్నపత్తిని ఎండబెట్టి తీసుకొని వచ్చినట్లయితే 8112 మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలు మండలాలు పట్టణాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాటన్ కార్పొరేషన్ కు పత్తి అమ్ముకునే రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా తమ పేర్లను ఆధార్ కార్డ్ పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంక్ పాస్బుక్ తో రైతు ఫోటోతో కలిపి నమోదు చేసుకోవాలని ప్రకటనలు చేయడం అందుకుగాను రైతులు నిరక్షరాస్యులు కావడం ఆ కొందరికి ఆన్లైన్ పరిజ్ఞానం లేకపోవడంతో సమీపంలోని ఇంటర్మీడియట్ సెంటర్ల వద్దకు వెళ్లి తమ వివరాలతో పేర్లు నమోదు చేసుకుంటుండగా కొందరికి మాత్రం ఓటిపి వస్తుండడం మరికొందరికి సబ్మిట్ కాకపోవడం వల్ల సమస్యలు సాంకేతికంగా ఏర్పడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మాత్రం ఆన్లైన్లో వివరాల నమోదు చేసుకుని మద్దతు ధర పొందాలని ప్రకటన చేస్తూ ఉండడం సాంకేతిక సమస్యలతో పత్తి రైతులు ఆన్లైన్ చేసుకోకపోవడం సిసిఐ అధికారుల నిబంధనల ప్రకారం ప్రకృతి కరుణించకపోవడంతో తేమశాతం అధికంగా ఉండడం రైతులకు అందని ద్రాక్షగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాల మూలంగా పత్తి తడవడం తేమ శాతం అధికంగా ఉండడం కారణంతో సీసీఐకి అమ్ముడుపోదనే దేశంతో రైతులు పత్తి మిల్లులు వ్యవసాయ మార్కెట్ కి సరుకులు తీసుకొనిపోతే వ్యాపారస్తులు సిండికేట్గా మారి కొనుగోలు చేసేందుకు కొరియర్ పెడుతూ 5000 నుండి 6000 వరకు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలోని రైతులు తాము పండించిన పత్తి పంటను అమ్ముకునేందుకు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు వరంగల్ జిల్లాలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు పత్తి అమ్మకం కోసం రైతులు తీసుకొని వెళ్ళిపోతే ఈరోజు కురిసిన భారీ వర్షం మూలంగా వర్షంలోనే రైతుల పత్తి బస్తాలు తడవడం రైతుల దిగులు చెందుతున్నారు. రైతు ప్రభుత్వంగా ప్రకటించుకుని ప్రజా పాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని రోజులలో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని తెలిసినప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర మద్దతు ధర పత్తికి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రతిపక్షాలు రైతు సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో పేరు పొందిన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట లో రైతులు అమ్మకం కోసం తీసుకొని వచ్చిన పత్తి బస్తాలను వర్షంలో తడవకుండా ఉండేందుకు అధికారులు వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వ్యాపారస్తులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వర్షంలోనే ప్రతి బస్తాలు తడవడంతో ఆ పత్తిని కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పాలకులు ప్రజా ప్రతినిధులు రైతులకు మద్దతు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టామని ప్రకటన చేస్తున్నప్పటికీ వాస్తవ రూపంలో అందుకు భిన్నంగా ఉంటుందని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యాపారస్తులు సిండికేట్ గా రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పత్తి పంటను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు

## ఉప్పరపల్లిలో పలువురిని కరిచిన పిచ్చికుక్క

### - భయాందోళన చెందిన ప్రజలు



కేసముద్రం,నవంబర్ 4: కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలో ఓ పిచ్చికుక్క పలువురిని కరువగా గ్రామస్తులు భయాందోళన చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, బైరు రాజ్ కుమార్ తో పాటు పలువురు వాకర్స్ గ్రామ శివారులోని కొచ్చేరువు తండా వైపు వాకింగ్ కు వెళ్లి తిరిగి ఉప్పరపల్లికి వస్తుండగా పిచ్చికుక్క బైరు రాజ్ కుమార్ పై దాడి చేసి గాయపరిచింది. అప్పటికే ఓ క్వారీలో పనిచేసే ఓ వర్కర్ ను సైతం కరచినట్లు తెలిసింది. దీంతో పలువురు వాకర్స్ పిచ్చి కుక్కను తరమగా అది ఉప్పరపల్లి గ్రామంలోకి వచ్చి తిరుగుడు వెంకటేష్ అనే వ్యక్తిని కరవడంతో పాటు కేతమ్మ అనే మహిళకు చెందిన ఓ దూడెను సైతం కరిచింది. గాయపడిన రాజ్ కుమార్, వెంకటేష్ మహబూబా బాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందారు. పలువురిపై పిచ్చికుక్క దాడి చేయడం పట్ల భయాందోళన చెందిన గ్రామస్తులు, వాకర్స్ పిచ్చి కుక్కను చంపేయడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఉప్పరపల్లి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, పిల్లలు, ప్రజలు ఇంటి నుండి బయటికి రావాలంటే భయపడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి కుక్కల బారి నుండి తమను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సలాం జనగాం పుస్తకావిష్కరణకు ముఖ్య అతిధిగా కలెక్టర్ కు ఆహ్వానం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 04 మేజర్ న్యూస్): ఈనెల 8న జనగామలో జరిగే సలాం జనగాం పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారు.ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని పుస్తక రచయిత సాంబరాజు యాదగిరి, కవులు జి.కృష్ణ, నక్క సురేష్ కలిసి మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు కార్యాలయంలో అందజేశారు. జనగామ జిల్లాలో చారిత్రకమైన సంఘటనలు, సర్వాయి పాపన్న, దొడ్డి కోంరయ్య, వీరనారి అయిలమ్మ, పాలకుర్తి సొమన్న, సహజ కవి పోతన లాంటి ఎన్నో విషయాలు, వేయ్యేండ్ల చరిత్రను గ్రంథస్తం చేసిన రచయిత సాంబరాజు యాదగిరిని అభినందించారు. శనివారం జరిగే పుస్తకావిష్కరణకు ప్రజలంతా హాజరు కావాలని సాంబరాజు కోరారు.

## వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 04 మేజర్ న్యూస్): జనగామ పట్టణానికి చెందిన వేముల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరమడ్లలోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమం వద్ద చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వెంకటేష్ కి అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు బింగి నరసింహులు నరేష్ అజిత్ కిరణ్ పాల్గొన్నారు

## మండల డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లాన్ పై సమావేశం



పెద్దవంగర నవంబర్ 4: (సూర్య న్యూస్): మండల డిజాస్టర్ మేనేజ్మెంట్ పై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన మండల స్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మండల డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లాన్ మరియు డ్యామేజ్ పాటిక్లర్స్ ప్రిపరేషన్ పై అన్ని శాఖల అధికారులకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఎస్సై ప్రమోద్ కుమార్, మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామర్థ్యాలను మెరుగు పర్చండి



కొత్తగూడ నవంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) అఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలని కొత్తగూడ ఎం ఈ వో గుమ్మడి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కొత్రతండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం మధ్యాహ్న సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. బోధన సమయంలో ఉపాధ్యాయులు మొబైల్ వాడకాన్ని తగ్గించు కోవాలన్నారు. విద్యార్థుల బోధన పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలకు బాధ్యులవుతారన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు ఎఫ్ఏ 1, ఎఫ్ఏ 2, ఎస్ఏ 1 మార్కులను సకాలంలో ఆన్లైన్ చేయాలన్నారు.